తీన్మార్
తెలుగు దినపత్రిక

# పరాకాష్ఠకు కాంగ్రెస్ పరాజయాలు

తాజాగా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో కీలకమైన మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓటమి చెందడంతో 2024 ఎన్నికల్లో బిజెపిని ఓడించేందుకు 28 రాజకీయ పక్షాలు కలిసి ఏర్పాటు చేసుకున్న ఉమ్మడి వేదిక 'ఇండియా' మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్నది. లోక్‌సభ ఎన్నికలకు గట్టిగా నాలుగు మాసాల వ్యవధి కూడా లేకపోవడంతో ఈలోగా 'ఇండియా' కూటమి లోపాలను సవరించుకొని, నాయకత్వ సమస్యను పరిష్కరించుకొని, బలమైన ఉమ్మడి ప్రతిపక్షశక్తిగా రూపొందగలుగుతుందా? అనే ప్రశ్న తలెత్తుతుంది. ఈ మూడు రాష్ట్రాలతో పాటు తెలంగాణలో కూడా బిజెపి గెలుపొందే అవకాశాలు లేవని చాలా మంది పరిశీలకులు భావిస్తూ వచ్చారు. బిజెపి అంతర్గత సర్వేలు సహితం మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్‌లలో పరాజయం తప్పదని ఆరు నెలల ముందుగానే స్పష్టం చేశాయి. దానితో ఈ నాలుగు రాష్ట్రాల్లో తామే ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నామనే ధీమా కాంగ్రెస్ వర్గాలతో వ్యక్తం అవుతూ వచ్చింది.

అయితే, తీరా ఫలితాలు వచ్చేసరికి అంచనాలు తారుమారయ్యాయి. కాంగ్రెస్ తిరిగి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని దాదాపు అందరూ భావించిన చత్తీస్‌గఢ్‌లో సహితం ఎవ్వరూ ఊహించని ఆధిక్యతతో బిజెపి విజయం సాధించింది. తీవ్రమైన ప్రభుత్వ వ్యతిరేకత ఎదురవుతుందని భావిస్తున్న మధ్యప్రదేశ్‌లో దాదాపు మూడింట రెండొంతుల ఆధిక్యతతో బిజెపి పొందింది. పలువురు విశ్లేషకులు భావిస్తున్నట్లు ఈ ఫలితాలు బిజెపి విజయాల కన్నా కాంగ్రెస్ పరాజయాలను వెల్లడి చేస్తున్నాయి. మూడు కీలక రాష్ట్రాలలో బలమైన నాయకులుగా గుర్తింపు పొందిన మాజీ ముఖ్యమంత్రులను పక్కనపెట్టి కేవలం 'మోడీ గ్యారంటీ' నినాదంతో పోటీకి దిగిన బిజెపి నలుగురు కేంద్ర మంత్రులతో సహా 18 మంది ఎంపిలను పోటీకి దింపింది. ఓ విధంగా కొత్త నాయకత్వం ఆ రాష్ట్రాల్లో తీసుకొచ్చే ప్రయత్నం చేసింది. ముగ్గురు కేంద్ర మంత్రులతో సహా 14 మంది ఎంపిలు గెలుపొందారు. మరోవంక, కాంగ్రెస్ నాలుగు దశాబ్దాల క్రితం 'సంజయ్ బ్రిగేడ్' గా రాజకీయాల్లోకి వచ్చిన వారిపైననే ఇప్పటికీ ఎక్కువగా ఆధారపడింది. మధ్యప్రదేశ్‌లో కమల్‌నాథ్ (78), దిగ్విజయ్ సింగ్ (76), రాజస్థాన్‌లో అశోక్ గెహ్లాట్ (72) నేతృత్వం వహించారు. వారి మొండి వైఖరి కారణంగా చివరకు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలే విసుగు చెందారు. పైగా, వీరంతా ప్రత్యర్థి బిజెపిని కాకుండా సొంత పార్టీలోని ప్రత్యర్థులను కట్టడి చేయడం పట్లనే ఎక్కువగా దృష్టి సారించారు. పదేళ్ల తర్వాత తెలంగాణలో గెలుపొందిన ఉత్సాహం కాంగ్రెస్‌లో కనిపించకుండా ఈ ఫలితాలు చేశాయి. మరో నాలుగు నెలల్లో లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న సమయం లో ఈ ఫలితాలు సహజంగానే ప్రతిపక్షాలను కృంగదీస్తున్నాయి. బిజెపిలో వరుసగా మూడోసారి గెలవబోతున్నామనే ఉత్సాహం కలిగిస్తున్నాయి. ఈ ఫలితాలతో ఎట్లాగైనా బిజెపిని కట్టడి చేయడం కోసం 28 ప్రతిపక్షాలు కలిసి ఏర్పాటు చేసుకున్న 'ఇండియా' కూటమి భవిష్యత్ ప్రశ్నార్థకంగా తయారైంది. కాంగ్రెస్ పెద్దన్న ధోరణుల పట్ల మిగిలిన ప్రతిపక్షాలు ఆగ్రవేశాలు వ్యక్తం చేసేందుకు బలమైన కారణాలున్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి తమతో పొత్తులు పెట్టుకోనందుకు ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్‌పై అసంతృప్తిగా ఉన్నాయి. మధ్యప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీకి అంతగా ఉనికి లేదు.

ఆ పార్టీ మొత్తం ఓట్లలో 0.5% కూడా పొందలేదు. అయితే కాంగ్రెస్‌కు సుహృద్భావాన్ని సృష్టించే ఉద్దేశంతో రెండు –మూడు సీట్లు వదిలిపెట్టి వుంటే రేపు ఉత్తరప్రదేశ్‌లో ఎక్కువ సీట్లు కోరే అవకాశం ఉండెడిది. వాస్తవానికి మూడు నెలల క్రితం ముంబై భేటీలో నెల రోజుల లోపుగా రాష్ట్రాల స్థాయిలో సీట్ల సర్దుబాట్లు పూర్తి చేసుకోవాలని నిర్ణయించి ఒక కమిటీ కూడా ఏర్పాటు చేశారు. కానీ, కేవలం కాంగ్రెస్ వైఖరి కారణంగా ఈ అంశంలో ముందడుగు వేయలేకపోయారు. ఈ మూడు రాష్ట్రాల్లో విజయం సాధిస్తే తమ ప్రాబల్యం పెరిగి సీట్ల సర్దుబాట్లలో పెద్దన్న పాత్ర పోషించవచ్చనే కాంగ్రెస్ ఎత్తుగడ ఇప్పుడు ఎదురు తిరిగింది. మరో వంక, బిజెపిలో ఈ ఫలితాలు సృష్టించిన సంబరాలు చూస్తుంటే ప్రతిపక్షాలకు సహితం పరిమితులను గుర్తించి ఏదో విధంగా సర్దుబాట్లకు సిద్ధపడటం కన్నా మరో గత్యంతరం కనిపించడం లేదు. అయితే నాయకుల మధ్య నెలకొన్న 'అహంకార ధోరణులు' కారణంగా అవసరమైన కార్యాచరణ చేపట్టలేక, ఎన్నికలు సమీపిస్తున్నా చురుకుగా వ్యవహరించలేకపోతున్నారు. 2018లో ఈ మూడు రాష్ట్రాలలో ఓటమి చెందిన బిజెపి మరో ఆరు నెలల్లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో ఘన విజయం సాధించడం గమనార్హం. అందుకనే ఇప్పటికైనా జాగ్రత్త పడితే 2024 ఫలితాలపై అంతగా ఆందోళన చెందనవసరంలేదు. ప్రస్తుత రాజకీయ వాతావరణం బిజెపికి అనుకూలంగా కనిపిస్తున్నా ఆ పార్టీకి సహితం పూర్తిగా సానుకూల సంకేతాలు లేవని గమనించాలి. అందుకనే ఫలితాలు వచ్చిన తర్వాత బిజెపి అగ్రనాయకులలో మరింత ఆందోళన వ్యక్తం అవుతున్నది. మరుసటి రోజే ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాల్లో ప్రత్యర్థులపై గతంలోకన్నా చాలా కరుకుగా వ్యవహరిస్తున్నారు. ఓ కాంగ్రెస్ ఎంపి వ్యాపారాలపై ఆదాయ పన్ను దాడులకు స్పందిస్తూ 'అవినీతి సొమ్ము కక్కిస్తాం' అంటూ ప్రధాని మోడీ చేసిన ప్రకటనలో ఓ విధమైన అసహనం వెల్లడి అవుతున్నది. జమ్మూకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ బిల్లు సందర్భంగా కశ్మీర్ విషయంలో నెహ్రూ ఘోర తప్పిదాలకు పాల్పడ్డారని అమిత్ షా ఆరోపించడం, ప్రజా పంపిణీ వ్యవస్థపై చర్చ సందర్భంగా ప్రతిపక్షాలను పీయూష్ గోయల్ 'పేదల వ్యతిరేకులు' అంటూ నిందించడం, డిఎంకె ఎంపి సెంథిల్ కుమార్ వ్యాఖ్యలపై 'దక్షిణ– ఉత్తరాది విభజన సృష్టిస్తున్నారు' అంటూ మండిపడటం వంటివి ఓ విధమైన అసహనాన్ని సూచిస్తున్నాయి. అందుకు కారణాలు లేకపోలేదు. మధ్యప్రదేశ్‌లో తప్ప రాజస్థాన్, చత్తీస్‌గఢ్‌లలో బిజెపి– కాంగ్రెస్ ఓట్ల మధ్య తేడా చాలా తక్కువగా ఉంది. ఈ మూడు రాష్ట్రాలతో పాటు తెలంగాణను కూడా పరిగణనలోకి తీసుకుంటే బిజెపికన్నా కాంగ్రెస్‌కు 10 లక్షల ఓట్లు ఎక్కువగా వచ్చాయి. ఇక లోక్‌సభ సీట్లను పరిశీలిస్తే 2019లో కన్నా బిజెపికి తక్కువ సీట్లు ఈ రాష్ట్రాలలో వచ్చే అవకాశాలను వెల్లడి చేస్తున్నాయి. ఇప్పుడు ఎన్నికలు జరిగిన రాష్ట్రాలలో 83 లోక్‌సభ సీట్లు ఉన్నాయి. 2019లో వీటిలో బిజెపికి 65, కాంగ్రెస్‌కు 6 సీట్లు మాత్రమే వచ్చాయి. ఒక్కో పార్లమెంట్ స్థానానికి అసెంబ్లీవారీగా లభించిన ఓట్లను కలిపితే మధ్యప్రదేశ్‌లో బిజెపికి 24, కాంగ్రెస్‌కు 5 వచ్చాయి.

# ప్రభుత్వం ఏర్పాటైన రెండు రోజుల్లోనే రెండు పథకాలు అమలు

### – ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 11(తీన్మార్ న్యూస్): ప్రభుత్వం ఏర్పాటైన రెండో రోజే ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీ పథకాలను అమలు చేయడం జరిగిందని, ముఖ్యమంత్రి తొలి సంతకం ఆరు గ్యారంటీల పైననే చేశారని, అందరి సహకారంతో భువనగిరి నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళతామని భువనగిరి నియోజక వర్గ శాసన సభ్యులు కుంభం అనిల్ కమార్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు ఆయన జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే తో కలిసి భువనగిరి బస్ స్టాండులో మహిళలకు, విద్యార్థినులకు, ట్రాన్స్‌జెండర్లకు ఉచితంగా ఆర్టిసి బస్సులలో ప్రయాణ సౌకర్యం కల్పించే మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించారు. అనంతరం భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు చేయూత పథకాన్ని ప్రారంభిస్తూ బ్రోచర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసనసభ్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి తొలి సంతకం చేసిన ఆరు గ్యారెంటీల పథకాలలో రెండో రోజే మహాలక్ష్మి, చేయూత రెండు గ్యారెంటీల మంచి కార్యక్రమాలను అమలు చేసుకున్నామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ప్రజలకు మేలు చేసే పథకమని, ఇందులో 1672 రకాల వైద్య సేవలు అందుతాయని తెలిపారు. మహిళలు చాలా కష్టపడతారని, కుటుంబానికి వారు ఎంతో శ్రమ ధారపోస్తారని, వారికి ఈ పథకాలతో కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. వైద్య రంగంలో ఇంకా మెరుగైన సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, వైద్య రంగంపై పూర్తి స్థాయి ఆలోచనలు చేసి మండల పరిధిలో కూడా సేవలు అందించేలా చేస్తామని తెలిపారు. రెవిన్యూ సమస్యలపై, ప్రజా సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం పూర్తి ఆలోచన చేస్తుందని, భువనగిరి పట్టణంలో క్రీడల కోసం స్టేడియం త్వరలో ఏర్పాటు అవుతుందని, అలాగే రోడ్లు, బ్రిడ్జిలు, మౌళిక వసతులు, సాగునీటి కాల్వలను మెరుగుపరుస్తామని, అందరం కలిసి భువనగిరిని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే మాట్లాడుతూ జిల్లాలో మహాలక్ష్మి, చేయూత పథకాలను ప్రారంభించుకున్నామని, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 5 లక్షల పరిమితిని 10 లక్షలకు పెంపుచేయడం జరిగిందని, ఆర్టిసి బస్సులలో మహిళలకు, విద్యార్థినులకు, ట్రాన్స్ జెండర్లకు ఉచిత ప్రయాణం కల్పించినందున అందరూ ఉపయోగించుకోవాలని అన్నారు. జిల్లా ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ చిన్నా నాయక్ వివరిస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ఆహార భద్రత కార్డు కలిగిన వారికి, వారి కుటుంబ సభ్యులకు వర్తిస్తుందని, ఆరోగ్య మిత్ర ద్వారా వీరికి వైద్య సలహాలు అందించడం జరుగుతుందని, జిల్లాలో 25 ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రులలో సేవలందించడం జరుగుతుందని, భువనగిరి, చౌటుప్పల్, ఆలేరులో డయాలసిస్ సెంటర్లు సేవలందిస్తున్నాయని, 7973 మందికి ఇప్పటి వరకు సేవలందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి పి.అమరేందర్, జిల్లా పరిషత్ సిఈఓ కృష్ణారెడ్డి, ఎంపిపిలు, జడ్పిటిసిలు, సర్పంచ్లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# ఎస్సి రిజర్వేషన్ కల్పించాలని కలెక్టర్ కు వినతి



పెబ్బేరు, డిసెంబర్ 11(తీన్మార్ న్యూస్): ఎన్నికల కమిషన్ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల చేసింది స్థానిక సంస్థల నోటిఫికేషన్ దృష్ట్యా వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి నేటి వరకు స్థానిక సంస్థల ఎన్నికలలో (సర్పంచ్) (ఎంపీటీసీ) స్థానాలకు (ఎస్సి మాదిగ) (ఎస్టీ) రిజర్వేషన్ కల్పించలేదు రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్యంలో ఓటు వేసే హక్కు ఉన్నట్లుగా అన్ని అర్హతలు ఉండి ఎన్నికల్లో పోటీ చేయాలనే హక్కు కూడా ఉంది మాకు స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలనే కాంక్ష ఉన్నది అది కాకుండా మా యొక్క కులానికి చెందిన ఓటర్లు గ్రామంలో పెద్ద మొత్తంలో ఉన్న (బీసీ జనరల్. ఓసీ జనరల్, బీసీ మహిళ, జనరల్ మహిళ)తదితర రిజర్వేషన్లు వచ్చాయి కానీ ఎస్సి రిజర్వేషన్ ఎస్టీ రిజర్వేషన్ రాలేదు కనుక మీరే ఎలాగైనా మా యొక్క గ్రామ జనాభాను రిజర్వేషన్ల వారిగా ఓటర్ల జాబితాను పరిశీలించి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో పాల్గొనడానికి అవకాశం కల్పించేలా చూడాలని జిల్లా కలెక్టరను కోరారు. ఇట్టి కార్యక్రమంలో పోలేల రాముడు, బొల్లి విష్ణు, గంధం రామ్ చందర్, గంధం సాయిప్రసాద్, బొల్లి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# గరిడేపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



గరిడేపల్లి, డిసెంబర్ 11(తీన్మార్ న్యూస్): గరిడేపల్లి మండలంలో వివిధ పత్రికలు, న్యూస్ ఛానెల్ లలో పని చేస్తున్న జర్నలిస్టులు ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి ఎన్నుకున్నారు. అధ్యక్షులుగాబీ కొండా సైదులు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఎల్లావుల వెంకటేష్, గరిడేపల్లి ప్రెస్ క్లబ్ ఎన్నికయ్యారు. సమావేశం ఏకగ్రీవ తీర్మానించారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు ముచ్చర్ల గోపాలకృష్ణ (వార్త), తాటికొండ లక్ష్మణ్, మేకపోతుల వెంకటేశ్వర్ల గౌడ్ (సాక్షి), నట్టే కోటేశ్వరరావు (నమస్తే తెలంగాణ), ప్రధాని వీరయ్య (ఆంధ్రజ్యోతి), కొలిపాక జగదీష్ (వెలుగు), కడారి వెంకటేశ్వర్లు (సూర్య), ఎల్లావుల వెంకటేష్ (నవ తెలంగాణ), జోష్ (మెట్రో),తదితరులు పాల్గొన్నారు. అనంతరం అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి మరియు సభ్యులు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అభివృద్ధి సభ్యుల యొక్క సంక్షేమం కొరకు కృషి చేస్తాం తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల శివాలయంలో కార్తిక సోమవారం ఘనంగా పూజలు





నేరేడుచర్ల, డిసెంబర్ 11(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని శివాలయంలో కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు పాల్గొన్న సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒకటో వార్డు కౌన్సిలర్ కొణతం చిన్న వెంకటరెడ్డికి శివాలయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చిన్న వెంకటరెడ్డి ని శాలవాతో ఆలయ ధర్మకర్త రాచకొండ రామ కోటేశ్వరరావు ఘనంగా సన్మానం చేశారు. నెల రోజుల నుంచి కార్తీక మాసం సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఆలయ కమిటీ సభ్యులు పూజారి శివయ్య ప్రత్యేక పూజలు చేస్తూ గోత్రనామాలు చదువుతూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఆలయ పూజారి శివయ్య పూజా కార్యక్రమంలో పట్టణ మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొణతం సీతారాం రెడ్డి, భక్తులు గజ్జల కోటేశ్వరరావు, నమోజు శ్రీరాములు, పట్టణ ప్రముఖులు, మహిళలు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి అమలు



### – 12 పిర్యాదులు స్వీకరణ

భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 11(తీన్మార్ న్యూస్): సోమవారం నాడు జిల్లా కలెక్టరేటు కార్యాలయం సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో 12 ఫిర్యాదులను జిల్లా రెవిన్యూ అధికారి పద్మజారాణి స్వీకరించారు. రెవిన్యూ శాఖ 9, పోలీసు శాఖ, ఉపాధి కల్పన శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ ఒక్కొక్కటి ఉన్నాయి. ప్రజావాణి కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టరు శేఖర్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు నాగేశ్వరాచారి, రామ్మూర్తి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి లో వచ్చిన పిర్యాదులు సత్వరమే పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్రజా సేవే లక్ష్యం

### – ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య







ఆలేరు, డిసెంబర్ 11(తీన్మార్ న్యూస్): ప్రజా సేవే లక్ష్యంగా ప్రజలకు సేవకుడిగా పని చేస్తానని ఆలేరు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య అన్నారు. సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయం 10 లక్షల పెంపు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల ఆరోగ్యమే లక్ష్యంగా ప్రతి పేదోడికి వైద్యం అందించే లక్ష్యంతో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఐదు నుంచి పది లక్షలకు వైద్య సాయాన్ని తల్లి సోనియమ్మ పెంచిందన్నారు. మహిళలకు పెద్దపీట వేసేందుకు ఉచిత రవాణా సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఇది ప్రజల ప్రభుత్వం అవినీతికి తావు ఉండదన్నారు. రాష్ట్రంలో ఆలేరును అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానన్నారు. గ్రామాలలో సమయానికి బస్సులు నడిపే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళలు చెయ్యి ఎత్తినచోట బస్సులు ఆపాలని అన్నారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు అందరికీ అందేలా ఆరు గ్యారెంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు గంధ మల్ల అశోక్, చీర శ్రీశైలం, గోపగాని బాలమని, డిఆర్డిఎ పిడి నాగిరెడ్డి, ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు, మండల వైద్యాధికారి నవీన్ కుమార్, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొండాజ్ వెంకటేశ్వర రాజ్, పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాజ్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి దూసరి మురళీధర్ గౌడ్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వెదురు బియ్యం కనుమరుగు

తాండూరు:వెదురు బియ్యం.. అనగానే ఇదేంటి వెదురు చెట్టుకు బియ్యం వస్తాయా.. వాటిని కూడా తింటారా..! అందులో ఔషధ గుణాలు ఉన్నాయా.. అని నేటి ఆధునిక తరానికి అనుమానం వస్తోంది. అవును మీరు విన్నది నిజమే.. మనం పండించే వరి మొక్కల నుంచి ఎలాగైతే బియ్యం వస్తాయో అలాగే వెదురు చెట్టు నుంచి ధాన్యం వస్తుంది. కానీ ఏడాదిలో వరి పంటను రెండు సార్లు పండించొచ్చు. అదే వెదురు బియ్యం 40 ఏళ్లకు ఒకసారి మాత్రమే పండుతుంది. వీటిని చూడటానికి వరి ధాన్యాంలాగే ఉన్నా కూడా రుచిలో గోధుమల్లా ఉంటుంది. ఒక్కసారి కాత కాసిన తరువాత ఆ చెట్టు పూర్తిగా చనిపోతుంది. పది పదిహేనేళ్ల క్రితం వరకు కూడా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కొన్ని అటవీ ప్రాంతాల్లోని గిరిజనులు వెదురు బియ్యాన్ని సేకరించుకొని తినేవారు. ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో ఆ పరిస్థితి కనుమరుగైపోయింది. అసలు వెదురు బియ్యం కూడా ఉంటాయని తెలిసిన వాళ్లు అతి తక్కువ మంది ఉండడంతో పాటు సేకరణపై దృష్టిసారించకపోవడం కూడా అందుకు కారణమని చెప్పొచ్చు.

# డెక్కన్ సిమెంట్స్ లో గనుల పర్యావరణ మరియు ఖనిజ సంరక్షణ వారోత్సవములు






పాలకవీడు, డిసెంబర్ 11(తీన్మార్ న్యూస్): పాలకవీడు మండలం భవానిపురం డెక్కన్ సిమెంట్స్ లో గనుల పర్యావరణ మరియు ఖనిజ సంరక్షణ వారోత్సవాన్ని డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ (వర్క్స్) యన్. శ్రీనివాసరాజు సోమవారం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేదీ. 11/12/2023 నుండి 16/12/2023 వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు పర్యావరణాన్ని రక్షిస్తూ ఖనిజ సంపదను సక్రమంగా వినియోగించుకొని భావితరాలకు ఖనిజ సంపదను ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్ (పి &ఎ) నాగమల్లేశ్వర రావు, డి.జి.ఎం డి.కళ్యాణ చక్రవర్తి, ఎండి.మస్తాన్, పి.శ్రీనివాసరావు, బి.జగన్మోహన్ రావు, డీ.జీ.ఎం కే.వి.ఎల్. నరసింహారావు, ఏ.జి.ఎంపి. నరసింహా రెడ్డి, చీఫ్ మేనేజర్లు ఎన్ ఎస్.ప్రవీణ్ కుమార్, తిరుపతిరావు, గోపాలకృష్ణ, సీనియర్ మేనేజర్లు జి.వి.రమణ, రమేష్, గని సిబ్బంది, మరియు కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతిమయాత్రలో పాల్గొన్న ఉమ్మడి వరంగల్ డిసిసిబి డైరెక్టర్ మాడుగుల రమేష్

వెంకటాపూర్, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): ఆదివారం రాత్రి 11 గంటలకు పాపయ్యపల్లి గ్రామ బారాస పార్టీ క్రియసీల కార్యకర్త కనుకము రాజయ్య అకాల మరణం చెందారు విషయం తెలుసుకొని సోమవారం తన సొంత గ్రామం పాపయ్యపల్లిలో రాజయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలిఘటించిన డిసిసిబి డైరెక్టర్ నర్సాపూర్ సొసైటీ చైర్మన్ మాడుగుల రమేష్ అనంతరం వారు మృతుని కుటుంబానికి వారి భార్య పిల్లలకు మనోధైర్యం కల్పించి కుటుంబంలో పెద్దదిక్క కోల్పోయినప్పుడు మనోధైర్యంగా ఉండాలని వారి కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జాన పట్ల సంపత్ గ్రామ కమిటీ అధ్యక్షుడు సూత్రపు కరుణాకర్ మండల దళిత యూత్ నాయకుడు పల్లెర్ల సతీష్ సొసైటీ డైరెక్టర్ మేకల రవి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వాసాల భద్రయ్య వార్డు మెంబర్ గాజుల సాంబయ్య కాసర్ల సాంబయ్య సీనియర్ నాయకులు భానోత్ వాలు



నాయక్ లావుడియా సమ్ములు నాయక్ గాజుల శ్రీనివాస్ రవి మల్యాల సాయిరాం కొమురయ్య సాయికిరణ్ మైస సతీష్ సోషల్ మీడియా గ్రామ కమిటీ అధ్యక్షులు గాజుల ప్రశాంత్ ప్రముఖులు తదితరులు మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల, వయో వృద్ధులు గుర్తించాలి

**- అవార్డుల ప్రదానోత్సవ కోసం దరఖాస్తులు ఆహ్వానం**

భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 11(తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం మహిళా శిశు వికలాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమశాఖ యాధాద్రి భువనగిరి జిల్లా వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన దివ్యాంగులు మరియు దివ్యాంగుల సంక్షేమం కోసం కృషచేస్తున్న వ్యక్తులను రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం లాగే సన్మానించుటకు గాను అసక్తి గల దివ్యాంగ వ్యక్తుల నుండి దివ్యంగుల కోసం పని చేస్తున్న వివిధ సంస్థల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని

1. ఉత్తమ ఉద్యోగి (1పురుష, 1స్త్రీ)
2. ఉత్తమ స్వీయ ఉద్యోగి (1పురుష,1 స్త్రీ)
3. ఉత్తమ వ్యక్తిగత సామాజిక కార్యకర్త (1పురుష,1స్త్రీ)
4. ఉత్తమ క్రీడా వ్యక్తి (1పురుష,1స్త్రీ)
5. ఉత్తమ సంస్థ/ఎన్జీఓ (2)
6. ఉత్తమ బెస్ట్ ఎంప్లాయర్(1)
7. దివ్యాంగుల కోసం ఉత్తమంగా అందుబాటులో ఉండే విభాగం (1)
8. సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్తమ వైకల్యాలు ఉన్న వ్యక్తులు (1 పురుష, 1 స్త్రీ)

డిసెంబర్ లో హైద్రాబాదు లో జరుగనున్న రాష్ట్ర స్థాయి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజున తెలుపబడిన దివ్యంగా వ్యక్తులలో రాష్ట్ర స్థాయిలో ఎంపికయిన వారిని సన్మానించుటకు నిర్ణయించారు. కావున ఆసక్తి గల దివ్యాన్గుల నుండి మరియు దివ్యాంగుల సంక్షేమం కోసం కృషచేసిన వ్యక్తులు/సంస్థల నుండి తేది 12.12.2023 లోపు అన్ని వివరాలతో ఆన్లైన్ వెబ్సైట్ www.wdsc.telangana.gov.in ద్వార దరఖాస్తు చేసుకోవాల్సిందిగా మహిళా శిశు, వికలాంగుల మరియు వయోవృద్దుల సంక్షేమం శాఖ అధికారి జి.అన్నపూర్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# కేయు పరిధిలోని విద్యార్థులకు డిటెన్షన్ పద్ధతిని ఎత్తివేయాలి

**- ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్**






హన్మకొండ కేయు, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ విద్యార్థులకు డి టెన్షన్ పద్ధతిని ఎత్తివేలని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ స్వరో స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ, ఎన్ ఎస్ యు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలోని ఎగ్జామినేషన్ బ్రాంచ్ ముందు డిగ్రీ విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ విద్యార్థులు ఒక ఇయర్లో మూడు లేదా నాలుగు సబ్జెక్టులు ఫెయిల్ అయినచో డిటెన్షన్ అనే పద్ధతిని కంటిన్యూ చేస్తున్నారు అన్నారు. కావున ఎంతోమంది పేద విద్యార్థులకు నష్టం జరుగుతుంది కాబట్టి ఈ యొక్క డిటెన్షన్ అనే పద్ధతిని ఎత్తివేయాలని అన్ని కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ఉన్నటువంటి డిగ్రీ కాలేజీల తరఫునుంచి విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారన్నారు. అదేవిధంగా కాకతీయ యూనివర్సిటీ పరిధిలో అత్యధికంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ విద్యార్థులు ఎక్కువగా చదువుతున్నారు ఆ విద్యార్థులను విద్యకు దూరమయ్యే విధంగా కాకతీయ యూనివర్సిటీ అధికారులు పన్నాగాలు పడుతున్నారు కావున దీనిని వెంటనే పర్యవేక్షించి వీసీ ఎగ్జామినేషన్ కంట్రోలర్ స్పందించి తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. లేనియెడల డిగ్రీ విద్యార్థుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్ సందీప్ నితిన్ సందీప్ ప్రవీణ్ అఖిల్ రాజ్ సాగర్ డిగ్రీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పబ్బతిరెడ్డి బిక్షంరెడ్డి అకాల మరణం బాధాకరం

చిట్యాల, డిసెంబర్ 11(తీన్మార్ న్యూస్): మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన పబ్బతిరెడ్డి బిక్షం రెడ్డి అకాల మరణం చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షులు నీలకంటం లింగస్వామి, నాయకులు ఉ ప సర్పంచ్ నూతి సత్యశ్రీ వెంకటేష్, వార్డు మెంబర్ ఓర్సు శ్రీను, మాజీ ఉపసర్పంచ్ ఏర్పుల నరసింహ, నాయకులు తెలుసూరి సైదులు, గుజ్జర్ యాదగిరి, ఏరుపుల వెంకటేష్, బడే లింగయ్య, ఈరటి మహేష్, దూదిగామ రాకేష్, గుండబోయిన శంకరయ్య, ఓర్సు సైదులు, మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.



# మహిళా కాంగ్రెస్ కు నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

**- రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ కోఆర్డినేటర్ నీలం పద్మ వెంకటస్వామి**

ఆలేరు, డిసెంబర్ 11(తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి త్వరలో భర్తీ చేయనున్న కార్పొరేషన్ పదవులలో మహిళా కాంగ్రెస్ నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ కోఆర్డినేటర్ నీలం పద్మ వెంకటస్వామి అన్నారు. సోమవారం ఆలేరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా పార్టీకి అధికారం లేనప్పటి నుండి మహిళా కాంగ్రెస్ నాయకులు అండగా నిలిచి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పార్టీకి ఎంతోకాలంగా సేవలందిస్తున్న మహిళా కాంగ్రెస్ నాయకులకు సీఎం రేవంత్ రెడ్డి తప్పనిసరిగా అవకాశం కల్పిస్తారన్న దీమాను ఆమె వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సునీత,



సమంత, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు దీప, పట్టణ అధ్యక్షురాలు సిద్ధి లక్ష్మి, దూడల అనిత, యాట జయ, భానుమతి, తదితరులు పాల్గొన్నారు.

# రెండు గ్యారంటీల పథకాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**- కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 11(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని నూతన ప్రభుత్వం ఆరోగ్యారెంటీల్లో భాగంగా సోనియాగాంధీ పుట్టినరోజు బహుమతిగా డిసెంబర్ 9 తారీఖు నాడు ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళలకు బస్సు ప్రయాణ సౌకర్యం మరియు చేయూత ఆరోగ్యశ్రీ పథకాలను ఈరోజు భువనగిరి నూతన శాసనసభ్యులుగా ఎన్నికైనటువంటి కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతులమీదుగా పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఆనంతరం ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా 10 లక్షల వరకు ఉచిత వైద్య సేవల కోసం ప్రారంభించారు. ఈ సందర్భంగా భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ ఉద్దీన్ గౌరీ



తాహెర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా పకడ్బందిగా రూపొందించాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఆదేశాలు జారీ**




భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 11(తీన్మార్ న్యూస్): 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ ఓటరు జాబితా పకడ్బందిగా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో ఓటరు ధృవీకరణ, ఓటరు జాబితా తయారీ వంటి పలు అంశాలపై మాట్లాడుతూ ఓటర్ల నమోదుకు జనవరి 1, 2024 ప్రామాణికంగా తీసుకుని అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు జాబితాలో మరణించిన ఓటర్ల వివరాలు తొలగింపు, ఓటర్ల జాబితాలో ఉన్న లాజికల్ పొరపాట్లు, డెమోగ్రాఫికల్ పొరపాట్లను




పూర్తి స్థాయిలో సవరించాలని అధికారులను ఆదేశించారు. జనవరి 6, 2024న ముసాయదా ఓటరు జాబితా విడుదల చేసి, జనవరి 22, 2024 వరకు సదరు జాబితాపై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించి, ఫిబ్రవరి 2, 2024 లోగా అభ్యంతరాలను, ఓటర్ క్లెయిమ్స్ ను పూర్తి స్థాయిలో పరిష్కరించి, ఫిబ్రవరి 8, 2024న తుది ఓటరు జాబితా రూపొందించాలని ఆయన స్పష్టం చేశారు. 18 సంవత్సరాలు నిండి నూతనంగా ఓటు హక్కు పొందుతున్న వారి జాబితా ప్రత్యేకంగా రూపొందించాలని, అదే సమయంలో వివిధ వయసులో గల వారి జాబితాను ప్రత్యేకంగా సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం ఓటరు జాబితా రూపకల్పన కీలకపాత్ర పోషిస్తుందని అర్హులైన వారందరికీ తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్సో జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ నాగేశ్వర చారి, తహసీల్దారులు పాల్గొన్నారు.

# డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని పునరుద్ధరించాలి

**- 1,800 మంది సంతకాలతో ఎన్‌సిఈఆర్‌టి డైరెక్టర్‌కు లేఖ**

న్యూఢిల్లీ బ్యూరో : సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఈ) పదో తరగతి పాఠ్యాంశాల్లోని సైన్స్ సిలబస్ నుంచి జీవ పరిణామ సిద్ధాంతాన్ని ఉపసంహరించాలని ఎన్‌సిఈఆర్‌టి తీసుకున్న నిర్ణయంపై శాస్త్రవేత్తలు, సైన్స్ టీచర్లు, విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. సైంటిఫిక్ టెంపర్‌ను అభివృద్ధి చేసుకోవడం కోసం పరిణామ ప్రక్రియను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. దీని గురించి విద్యార్థులకు తెలియజేయకపోవడాన్ని తప్పుబట్టారు. దేశవ్యాప్తంగా సభ్యులుగల స్వచ్ఛంద సంస్థ బ్రేక్‌త్రూ సైన్స్ సొసైటికి చెందిన ఈ శాస్త్రవేత్తలు, సైన్స్ టీచర్లు, విద్యావేత్తలు బహిరంగ లేఖను రాశారు. పాఠ్యాంశాల నుంచి జీవ పరిణామాన్ని తొలగించడానికి వ్యతిరేకంగా ఈ లేఖను రాశారు. సెకండరీ ఎడ్యుకేషన్‌లో డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పదో తరగతి సిలబస్ నుండి బయోలాజికల్ ఎవల్యూషన్ థియరీని తొలగించాలని కేంద్రం ఉన్నత పాఠశాల పాఠ్యప్రణాళిక బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని విమర్శించారు. ఇది పాఠశాల సైన్స్ విద్యకు "ప్రమాదకరమైన మార్పు" అని పేర్కొన్నారు. ఈ లేఖపై దాదాపు 1,800 మంది సైంటిస్టులు, సైన్స్ టీచర్లు, విద్యావేత్తలు సంతకాలు చేశారు. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (టిఐఎఫ్ఆర్), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఈఆర్), ఐఐటిలు వంటి ప్రముఖ సంస్థలకు చెందినవారు సంతకాలు చేశారు. సంతకం చేసినవారిలో కలకత్తాలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ నుండి భౌతిక శాస్త్రవేత్త సౌమిత్రో బెనర్జీ ఉన్నారు. బెంగుళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ నుండి జీవశాస్త్రవేత్త రాఘవేంద్ర గడగ్కర్, బెంగళూరు నేషనల్ సెంటర్ ఫర్ బయోలాజికల్ సైన్సెస్ డైరెక్టర్, జీవశాస్త్రవేత్త ఎల్.ఎస్ శశిధర, ముంబై హౌమీ భాభా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ నుండి ఖగోళ భౌతిక శాస్త్రవేత్త అనికేత్ సూలే, ఐఐఎస్ఈఆర్ పూణే నుండి జీవశాస్త్రవేత్త సుధా రాజమణి తదితరులు ఉన్నారు. ఎన్‌సిఇఈఆర్‌టి డైరెక్టర్‌కు ఇమెయిల్ పంపారు. సైన్స్ ప్రాథమిక ఆవిష్కరణ గురించి విద్యార్థులకు తెలియకపోతే, వారి



ఆలోచనా ధోరణి కుంటుపడుతుందని తెలిపారు. పరిణామ జీవ శాస్త్రాన్ని అర్థం చేసుకోవడం, దానిపై పట్టు సంపాదించడం జీవ శాస్త్రంలోని ఉప శాఖలకు చాలా ముఖ్యమని, అంతేకాకుండా, మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి కూడా చాలా కీలకమని తెలిపారు. మనం ఏ విధంగా వ్యవహరించాలనే అంశాన్ని అత్యధికంగా ప్రభావితం చేసే శాస్త్ర విభాగం పరిణామ జీవ శాస్త్రమని తెలిపారు. ఔషధాలు, వైద్య రంగం నుంచి ఎపిడమియాలజీ, ఎకాలజీ, పర్యావరణం వంటివాటి నుంచి మానసిక ఆరోగ్య శాస్త్రం వరకు అన్నింటిలోనూ ఏ విధంగా వ్యవహరించాలో నిర్ణయించుకోవడంపై అత్యధిక ప్రభావం చూపే శాస్త్ర విభాగం పరిణామ జీవ శాస్త్రమని తెలిపారు. తోటి మానవులను మనం ఏవిధంగా అర్థం చేసుకోవాలి? జీవితంలో వారి స్థానం ఏమిటి? అనే అంశాలకు కూడా దీనితో సంబంధం ఉందన్నారు. మనలో చాలా మంది బాహాటంగా తెలుసుకోకపోయినప్పటికీ, ఏదైనా మహమ్మారి ఏ విధంగా వృద్ధి చెందుతుంది? కొన్ని జీవులు ఎందుకు అంతరించిపోతు న్నాయి? వంటి అనేక ఇతర ముఖ్యమైన అంశాల గురించి మనం అర్థం చేసుకోవడానికి సహజ ఎంపిక సిద్ధాంతాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఎన్‌సిఈఆర్‌టి ఇటీవల విడుదల చేసిన డాక్యుమెంట్‌లో పదో తరగతి పాఠ్య పుస్తకాల్లో సైన్స్ సబ్జెక్టులో చాప్టర్–9ను కేవలం 'హెరెడిటీ'గా మాత్రమే ఉంచినట్లు తెలిపింది. అంతకుముందు ఈ చాప్టర్ 'హెరెడిటీ అండ్ ఇవల్యూషన్' అని ఉండేది. ఈ చాప్టర్ నుంచి తొలగించిన భాగాల్లో, చార్లెస్ రాబర్ట్ డార్విన్, ఆరిజిన్ ఆఫ్ లైఫ్ ఆన్ ఎర్త్, మాలెక్యులార్ ఫైలోజెనీ, ట్రేసింగ్ ఇవల్యూషనరీ రిలేషన్‌షిప్స్ ఉన్నాయి.

# బస్తాపై వెయ్యి తగ్గింది



చెన్నేకొత్తపల్లి, : ఆరుగాలం శ్రమించి వ్యయప్రయాసాలకోర్చి సాగుచేసిన వేరుసెనగ రైతులకు తీరని వేదన మిగులుతోంది. పెట్టుబడి ఖర్చు అధికంగా వెచ్చిస్తే కొనుగోలు ధర ఒక్కసారిగా పడిపోయిందని వాపోతున్నారు. గత నెల 15 వరకు 46 కిలోల కే6 రకం బస్తా రూ.3,800 నుంచి రూ.4 వేల వరకు పలికింది. అనంతరం దాదాపు రూ.1000 తగ్గింది. ఉగాది తర్వాత మరింత తగ్గుతుందని వ్యాపారులు, దళారులు ప్రచారం చేస్తున్నారు. మద్దతు ధర, కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో అయినకాడికి అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 1,04,987 ఎకరాల్లో సాగైంది. నెలాఖరుకు కోతలు పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. పంట అమ్మేశాక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేస్తే ఉపయోగమేమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. గతేడాదితో పోలిస్తే ఈసారి పంటకు చీడపీడల సమస్యలు ఎక్కువ. వాటిని అధిగమించేందుకు వేలాది రూపాయలు పెట్టి మందులు పిచికారీ చేశారు. ధర బాగుంటే కొంతవరకైనా కలిసొస్తుందనుకుంటే నిరాశే మిగిలింది. ఆరెకరాల్లో వేశాను. గత ఏడాదికన్నా రెండు, మూడుసార్లు అధికంగా మందులు పిచికారీ చేయాల్సి వచ్చింది. ఇందుకు ఎకరాకు రూ.10 వేల నుంచి రూ.15 వేలు వెచ్చించాల్సి వచ్చింది. దళారులు, వ్యాపారుల మోసాలు నిలవరించాలంటే సత్వరమే మద్దతు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి. ఎనిమిదెకరాల్లో సాగు చేశాను. 20 రోజుల్లో తొలగించాలి. రోజురోజుకు పడిపోతున్న ధరలను చూస్తుంటే ఆందోళన కలుగుతోంది. ఎకరాకు 25 బస్తాలు వచ్చే అవకాశం ఉంది. వ్యాపారులు, దళారులు కుమ్మక్కయ్యారు. బస్తాపై రూ.వెయ్యి నష్టపోయే అవకాశం ఉంది. వేరుసెనగ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు. ప్రతిపాదనలు పంపాం. ఆదేశాలు రాగానే సమాచారం ఇస్తాం. మార్కెట్ రేటును అనుసరించి మద్దతు ధర మారే అవకాశం ఉంది.

# పారిశ్రామిక పార్కులో కనిపించని మౌలిక వసతులు



తిరుపతి: జాతీయ రహదారులు.. రైల్వే రవాణా సౌకర్యం.. పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నా ఆశించిన స్థాయిలో ఏర్పాటు కావట్లేదు.. ఇందుకు ప్రధానంగా ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులు సక్రమంగా లేకపోవడమే ప్రధాన కారణం. ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో పారిశ్రామిక పార్కులు (ఐపీ) ఏర్పాటు చేసినా కనీస వసతులు కల్పించలేదు. దీనివల్ల ఆశించిన స్థాయిలో పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపడం లేదు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అనేక సానుకూల అంశాలు ఉన్నాయి. ఇటు చెన్నై అటు బెంగళూరుకు అతి సమీపంలో ఉంది. తిరుపతి, బెంగళూరు, చెన్నై విమానాశ్రయాలు అందుబాటులో ఉన్నాయి. కృష్ణపట్నం, చెన్నై ఓడరేవులు సైతం వివిధ వస్తువుల రవాణాకు ఎంతో ఉపయోగపడతాయి. ఇటీవలి కాలంలో ఆరు వరుసల రహదారుల నిర్మాణం వేగవంతం కావడంతో మరింత మెరుగైన రవాణా వ్యవస్థ అందుబాటులోకి వస్తోంది. రైల్వే సౌకర్యం ఉండటంతో పారిశ్రామికవేత్తలు తమ ఉత్పత్తులను ఎక్కడికైనా రవాణా చేసేందుకు ఆస్కారం ఉంది. గంగవరం మండలంలోని గండ్రాజుపల్లెలో సుమారు 500 ఎకరాల్లో పారిశ్రామికపార్కు ఏర్పాటు చేశారు. ఇక్కడ ఇప్పటికే పలు పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. ఇప్పటికీ అంతర్గత రహదారుల సరిగ్గా లేవు. డ్రైనేజీ, నీటి సౌకర్యం లేదు. పరిశ్రమలో పనిచేసే వ్యక్తులు వస్తే వసతి సౌకర్యం లేకపోవడంతో బయట ఉండాల్సి వస్తోంది. పీలేరు పరిధిలోని పారిశ్రామిక వాడలోనూ పూర్తిస్థాయిలో మౌలిక వసతులు ఏర్పాటు చేయలేదు. తిరుపతి, బెంగళూరు, చెన్నై విమానాశ్రయాలు అందుబాటులో ఉన్నాయి. కృష్ణపట్నం, చెన్నై ఓడరేవులు సైతం వివిధ వస్తువుల రవాణాకు ఎంతో ఉపయోగపడతాయి. ఇటీవలి కాలంలో ఆరు వరుసల రహదారుల నిర్మాణం వేగవంతం కావడంతో మరింత మెరుగైన రవాణా వ్యవస్థ అందుబాటులోకి పాగలి, రౌతుసూరమాల ఐపీల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం ఐపీల్లో సరైన సౌకర్యాలు కల్పించకపోవడంతో పారిశ్రామికవేత్తలు తమ సంస్థలను నెలకొల్పేం దుకు ఆలోచిస్తున్నారన్న వాదనలు వినిపిస్తు న్నాయి. వీటిని ఏర్పాటు చేయడంతోపాటు ఆయా ఐపీల పరిధిలో పనిచేసే సిబ్బందికి అవసరమైన వసతులు కల్పిస్తే మరింత అభివృద్ధి చెందేందుకు ఆస్కారం ఉంటుంది.-తిరుపతి డివిజన్‌లో గుర్తించిన భూమి : 57617.49 ఎకరాలు-చిత్తూరు డివిజన్‌లో గుర్తించిన భూమి : 15006.40 ఎకరాలు-ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అభివృద్ధి చేసిన ఐపీలు : 28-అభివృద్ధి చేసిన భూమి : 2919.51 ఎకరాలు-అభివృద్ధి చేయని పారిశ్రామికవాడలు : 46-అభివృద్ధి చేయని భూమి విస్తీర్ణం : 7969.89 ఎకరాలు

# పట్టణ ఆరోగ్యకేంద్రాల్లో వైద్యుల కొరత



అనంతపురం :ఉమ్మడి జిల్లాలో పలుచోట్ల ఖాళీ పోస్టులను భర్తీ చేయకపోవడంతో ఈ దుస్థితి నెలకొంది. కొన్ని కేంద్రాలకు ఇన్‌ఛార్జి వైద్యులను నియమించినా పరిస్థితిలో మార్పు లేదు. దీంతో రోగులకు అగచాట్లు తప్పడం లేదు. ఇరు జిల్లాల్లో మొత్తం 44 పట్టణ పీహెచ్‌సీలు ఉండగా 13 వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆయా వాటికి సమీప కేంద్రాల వైద్యులకు అదనపు బాధ్యతలు అప్పగించారు. వీరు రెండు రోజుల అక్కడ, రెండు రోజులు ఇక్కడ అనే విధంగా సేవలు అందించాల్సి వస్తోంది. అనంత జిల్లా గుంతకల్లులోని భాగ్యనగర్, సత్యనారాయణపేట, పామిడి, తాడిపత్రిలో టైలర్స్‌కాలనీ, శ్రీనివాసపురం, అంబేద్కర్ కాలనీ, కళ్యాణదుర్గంలో ఒంటిమిద్ది, రాయదుర్గంలో శాంతినగర్, కణేకల్ రోడ్డు, శ్రీసత్యసాయి జిల్లా కదిరిలో నిజాంవలి కాలనీ, రాజీవ్‌నగర్, ధర్మవరంలో సాయినగర్, పెనుకొండలోని కేంద్రాలలో వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కనీస సౌకర్యాలు లేని అద్దె భవనాల్లో కేంద్రాలను నిర్వహిస్తున్నారు. రోగులకు పరీక్షలు నిర్వహించేందుకు ల్యాబ్‌లు ఉండాలి. కొన్నిచోట్ల ఉన్నా పరీక్షలు చేయని పరిస్థితి నెలకొంది. సిబ్బంది కొరతతో సేవలకు విఘాతం కలుగుతోంది. కుళ్లాయినాయక్, డీసీహెచ్‌వో, సత్యసాయి జిల్లా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. సేవలకు ఆటంకం కలగకుండా ఇన్‌ఛార్జి వైద్యులను నియమించాం. సిబ్బంది అందుబాటులో లేకపోతే చర్యలు తీసుకుంటాం. కేంద్రాల నిర్వహణపై ఆరా తీస్తున్నాం. కొన్ని భవనాల నిర్మాణలకు సంబంధించి పనులు జరుగుతున్నాయి. దీంతో అద్దె భవనాల్లో కొన్ని కేంద్రాలను నిర్వహిస్తున్నాం. ఊరి చివర ఆరోగ్య కేంద్రం ఉంది. రూ.50 ఇచ్చి ఆటోలో వెళ్లినా వైద్యులు అందుబాటులో ఉండటం లేదు. రోజుకు 10 నుంచి 15 మంది కేంద్రానికి వస్తున్నారు. ఇక్కడి సిబ్బందే మందులు ఇచ్చి పంపిస్తున్నారు. గతంలో టీస్టాల్ నిర్వహించే గదిలో పీహెచ్‌సీ ఏర్పాటు చేశారు. పేదలకు వైద్య సేవలు అందటం లేదు

# మొదటి ప్యాకేజీ కోసం రెండోది ఆపేశారు

## పులివెందుల హైవే టెండర్లలో అంతా రహస్యమే



అమరావతి: ఏదైనా రహదారి పనుల్లో ఓ ప్యాకేజీలో సమస్య ఉంటే.. తర్వాత ప్యాకేజీని యథావిధిగా కొనసాగిస్తారు. వైయస్‌ఆర్ జిల్లాలోని పులివెందుల మీదుగా వెళ్లే ఓ హైవే విషయంలో మొదటి ప్యాకేజీ పనులను అధికార పార్టీనేతలు ఎక్కువ అంచనాలతో దక్కించుకోవాలని చూశారనే ఫిర్యాదులపై విచారణ సాగుతోంది. తర్వాత ప్యాకేజీలో ఫిర్యాదులు లేకపోయినా దాన్ని తెరవకుండా కాలయాపన చేయడం గుత్తేదారుల్లో చర్చనీయాంశమైంది. మొదటి ప్యాకేజీ టెండరు దక్కించుకోవాలనుకుంటున్న అధికార పార్టీ నేతలకు మేలు చేసేందుకే రెండో ప్యాకేజీ తెరవడంలేదనే విమర్శలొస్తున్నాయి. వైయస్‌ఆర్ జిల్లాలోని ముద్దనూరు నుంచి పులివెందుల, బి.కొత్తపల్లి, శ్రీసత్యసాయి జిల్లాలోని గోరంట్ల మీదుగా హిందూపురం వరకు జాతీయ రహదారి 716-జిని 4 వరుసలుగా విస్తరిస్తున్నారు. ముద్దనూరు నుంచి పులివెందుల మీదుగా బి.కొత్తపల్లి వరకు 56 కి.మీ. విస్తరణకు రూ.891.44 కోట్ల అంచనా వ్యయంతో మొదటి ప్యాకేజీగా, బి.కొత్తపల్లి-గోరంట్ల మధ్య 54 కి.మీ. విస్తరణకు రూ.650.59 కోట్ల అంచనా వ్యయంతో రెండో ప్యాకేజీగా టెండర్లు పిలిచారు. మొదటి ప్యాకేజీలో రూ.200 కోట్లు అదనంగా అంచనాలు పెంచారని, ఇతరులను బిడ్లు వేయకుండా ఒత్తిళ్లు చేశారని రహదారి రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ(మోర్త్)కు ఫిర్యాదులందాయి. దీంతో 3 నెలలుగా బిడ్లు తెరవకుండా, మోర్త్ విజిలెన్స్ విభాగం విచారణ జరుపుతోంది. రెండో ప్యాకేజీ సాంకేతిక బిడ్లను అక్టోబరులో తెరిచారు. ఇందులో 7 సంస్థలు అర్హతలు సాధించినట్లు ప్రకటించారు. సాంకేతిక బిడ్లు తెరిచిన ఒకటి, రెండు వారాల్లోనే ధరల బిడ్లు తెరిచి, అంచనా కంటే తక్కువ మొత్తానికి కోట్‌చేసిన గుత్తేదారు సంస్థకు పనులు అప్పగిస్తారు. కానీ 3 నెలలుగా రెండో ప్యాకేజీ ధరల బిడ్లు తెరవడంలేదు. ఎప్పుడు తెరుస్తారనే సమాచారాన్ని కూడా గుత్తేదారు సంస్థలకు తెలపడంలేదు. పులివెందుల మీదుగా వెళ్లే మొదటి ప్యాకేజీపై

# ఏ కార్యాలయం ఎక్కడుందో..?




కొత్తచెరువు: అధికార వికేంద్రీకరణలో భాగంగా ప్రజలకు పాలన చేరువచేసి.. తక్కువ సమయంలో ప్రజల సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశంతో కొత్త జిల్లాలను ప్రభుత్వం ఏర్పాటుచేసింది. పుట్టపర్తి కేంద్రంగా శ్రీసత్యసాయి జిల్లా ఏర్పడి 11 నెలలు అవుతున్నా.. ఏ కార్యాలయం ఎక్కడ ఉందో నేటికీ చాలామందికి తెలియదు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు కార్యాలయం ఎక్కడ అంటూ అటూ.. ఇటు తిరుగుతున్నారు. ఎన్నో కష్టాలు పడి ప్రజలు సమస్యలతో కార్యాలయం వద్దకు వెళితే ఉన్నతాధికారి అందుబాటులో ఉండరు. జిల్లాలోని వివిధ శాఖల కార్యాలయాల నిర్వహణపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడటంతో పాలన గాడితప్పుతోంది. పుట్టపర్తి కేంద్రంగా ఏప్రిల్ 4న సత్యసాయి జిల్లా ఏర్పాటైంది. ఇప్పటి వరకు ఆయా కార్యాలయాల్లో అవసరమైన అధికారులు, సిబ్బంది ఏర్పాటు జరగలేదు. ఉన్నవారితోనే కాలం సాగదీస్తున్నారు. నేటికీ కొన్ని కార్యాలయాలు ఉమ్మడిగా ఉండటం, దస్త్రాల విభజన జరగక పాలనపరంగా సమస్యలు వస్తున్నాయి. జిల్లా విభజన జరిగిన తర్వాత రికార్డుల విభజన పూర్తి చేయలేకపోయారు. కలెక్టరేట్‌తో పాటు వివిధ శాఖల జిల్లా కార్యాలయాల్లో రికార్డులను భద్రపరిచేందుకు బీరువాలు లేకపోవడంతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. నూతనంగా జిల్లా ఏర్పాటైన కార్యాలయాలు పుట్టపర్తి పరిసరాల్లో వివిధ ప్రాంతాల్లో ఉండటం, రవాణా సౌకర్యం లేకపోవడం, చిన్నపాటి గదుల్లో విధులు నిర్వర్తించడానికి అధికారులు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. కొందరు అధికారులు పట్టణంలో గదులు అద్దెకు తీసుకొని, అవసరమైన సమయంలో మాత్రమే కార్యాలయాలకు వెళ్తున్నారు.

నూతనంగా శ్రీసత్యసాయి జిల్లా ఏర్పాటై 11 నెలలు అవుతున్నా నేటికీ ఉమ్మడి అనంత జిల్లా నుంచే పలు శాఖల అధికారులు సేవలందిస్తున్నారు. రెవెన్యూ శాఖలో జరిగే బదిలీలన్నీ, సర్వీసులకు సంబంధించిన అన్ని విషయాలు అనంత జిల్లా కలెక్టరేట్ నుంచి జరుగుతున్నాయి. కొన్ని శాఖల అధికారులు నిర్వహణ వ్యయం తదితర వాటిని ప్రతి నెల అనంతపురంలోకి కార్యాలయాలకు బిల్లులు పంపించి, మంజూరు చేయించుకుంటున్నారు. విద్యుత్తు, జిల్లా పరిషత్, మైనింగ్, గ్రంథాలయం, భూసేకరణ, ఉపాధికల్పన, హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్, పట్టణ ప్లానింగ్, తదితర విభాగాల పాలనా వ్యవహారాలన్నీ అనంత నుంచే కొనసాగిస్తున్నారు. జిల్లా ప్రజలకు ఏదైనా అవసరమైతే అనంతకు వెళ్లాల్సిందే. శ్రీసత్యసాయి జిల్లాలో పలు శాఖల్లో జిల్లాస్థాయి అధికారులు ఇన్‌ఛార్జులే కొనసాగుతున్నారు.

# మురుగునీటి సమస్యకు పరిష్కారం



తిరుపతి :నగరంలోని అలిపిరి, శివజ్యోతినగర్, ఎర్రమిట్ట తదితర ప్రాంతాల నుంచి ఉత్పత్తి అయ్యే మురుగునీరు ప్రస్తుతం వినాయకసాగర్‌లో కలుస్తూ మురుగునీటి కుంటగా మార్చింది. స్మార్‌సిటీ ప్రాజెక్టుల్లో భాగంగా వినాయకసాగర్‌ను ఆధునికీకరిస్తున్న నేపథ్యంలో మురుగునీటి సమస్యను పరిష్కరించేందుకు సాగర్ ఎగువభాగంలో రూ.10 కోట్లతో 5 ఎం.ఎల్.డి సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించి జనవరి తొలివారంలో ప్రారంభానికి సిద్ధమవుతున్నారు. పభుత్వ రంగ సంస్థ నీర్ (నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్) రూపొందించిన పైట్కథారిడ్ పరిజ్ఞానంతో దేశంలో తొలి 5 ఎం.ఎల్.డిల మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని తిరుపతిలో ఏర్పాటు చేశారు. ఇప్పటికే దిల్లీలో 3 ఎం.ఎల్.డి నిర్వహణ సామర్థ్య గల ప్లాంట్‌ను విజయవంతంగా ఏర్పాటు చేసిన నీర్.. తిరుపతిలో 5 ఎం.ఎల్.డి సామర్థ్యం గల ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం విశేషం.

ప్రస్తుతం వినాయకసాగర్‌కు 3 ఎంఎల్‌డీ మురుగునీరు మాత్రమే గ్రావిటీ ద్వారా వస్తోంది. 2030 నాటి అవసరాల దృష్ట్యా రూ.10 కోట్ల స్మార్ట్‌సిటీ నిధులతో 50 లక్షల లీటర్ల సామర్థ్యం గల ప్లాంట్‌ను నిర్మించారు. వినాయకసాగర్‌ను అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో శుద్ధిచేసిన నీటి ద్వారా పర్యాటక కేంద్రంగా మార్చేందుకు నగరపాలిక ఎస్‌ఈ మోహన్, ఎంఈ చంద్రశేఖర్, డీఈ విజయ్‌కుమార్ రెడ్డి పర్యవేక్షణలో నీర్ ఇంజినీర్ రామ్మోహన్ పరిజ్ఞానాన్ని అమలులోకి తెచ్చి ప్రయోగాత్మకంగా పరిశీలించి ఫలితాలు రావడంతో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు. సంప్రదాయ విధానంలో మురుగునీటి నిర్వహణ చెరువులు, నిల్వలు తదితర సహజ విధానంలో నిర్వహిస్తుండగా.. పైథారిడ్ పరిజ్ఞానంతో మురుగునీరు బయటకు కనిపించకుండా శుద్ధి చేసి వివిధ అవసరాలకు వినియోగించుకునేలా చేస్తారు. నగరంలో ఉత్పత్తి అయిన నీటిని సిమెంట్

# నియోజకవర్గాల్లో దీర్ఘకాలిక సమస్యలు



రాయదుర్గం:కృష్ణా జలాలను బీటీ ప్రాజెక్టుకు తరలించే పనుల్ని ఆరు నెలల్లో ప్రారంభిస్తామంటూ రాయదుర్గంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ హామీ ఇచ్చారు. ఏడాదిన్నర గడుస్తున్నా కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం కొనసాగుతున్న అసెంబ్లీ సమావేశంలోనైనా బీటీపీ సమస్యను ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ప్రస్తావించి.. నిధులు తీసుకొచ్చి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. హెచ్చెల్సీ ఆధునికీకరణ పనులు పునరుద్ధరించాలని ఆయకట్టు రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో అధికార పార్టీ ప్రజాప్రతినిధులు కేవలం హాజరు కోసమే శాసనసభకు వెళ్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసెంబ్లీ వేదికగా జిల్లా సమస్యలపై చర్చించి.. నిధులు రాబట్టడంలో వైకాపా ఎమ్మెల్యేలు పూర్తిగా విఫలమయ్యారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సమావేశాల నిర్వహణ సమయంలో అమరావతికి వెళ్లడం.. రిక్త హస్తాలతో జిల్లాకు తిరిగి రావడం పరిపాటిగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు దాటినా..ఏ ఒక్కరూ జిల్లాకు ఆశించిన స్థాయిలో నిధులు సాధించింది లేదు. పెండింగ్ ప్రాజెక్టుల్లో ఒక్కటీ కొలిక్కిరాలేదు. స్వయంగా తామే శంకుస్థాపన చేసిన పనుల్ని పట్టలెక్కించడంలోనూ వైకాపా ప్రజాప్రతినిధులు విఫలమవుతున్నారు. ప్రజల్లో వ్యతిరేక భావన వస్తోందనే భయంతో కొన్ని పనులకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయించినా.. వాటిని రాబట్టలేకపోతున్నారు. ఈమేరకు ఉమ్మడి అనంత జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో అభివృద్ధి అటకెక్కింది. మంగళవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర పద్దును ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో పెద్దమొత్తంలో నిధులు రాబట్టి పెండింగ్ పనుల్ని పూర్తి చేసేలా కృషి చేయాలనే డిమాండ్ జిల్లా వాసుల నుంచి వినిపిస్తోంది. పట్టణంలో వైద్యవిధాన ఆసుపత్రి నత్తనడకన సాగుతోంది. దీంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. 2019లో రూ.19కోట్లతో ఆస్పత్రి భవనం నిర్మించేందుకు నిధులు మంజూరయ్యాయి. రెండేళ్ల క్రితమే పాత భవనాలను కూల్చివేయడంతో ఇటు రోగులు, అటు వైద్య సిబ్బందికి కష్టాలు తప్పడం లేదు. నిత్యం ఆసుపత్రికి 700 మందికి పైగా వస్తుంటారు. ఇక్కడ వైద్యులు ఉన్నా తగిన భవనాలు లేవు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రత్యేక దృష్టి సారించి పూర్తి చేయించాలని ప్రజలు కోరుతున్నారు. జీడిపల్లి-పేరూరు ఎత్తిపోతల పథకంలో భాగంగా రాప్తాడు నియోజకవర్గం పరిధిలో దేవరకొండ, తోపుదుర్తి, ముట్టాల, సోమరవాండ్లపల్లి జలాశయాల నిర్మాణానికి రెండేళ్ల కిందట సీఎం జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.

# అనుమతి కొంత.. దోపిడీ అంతకంత



చిత్తూరు : విధానాలు మారినా పేదలకు ఇసుక ఇక్కట్లు తప్పడం లేదు. ఒకప్పుడు ఉచితంగా దొరికే ఇసుక ఇప్పుడు ట్రాక్టరు ఇసుకకు రూ.5 వేలు వెచ్చించాల్సి వస్తోంది. రేవులు, నిల్వ కేంద్రాల్లో నామమాత్రపు బిల్లులు తీసుకుని, వాటి ఆధారంగా ఒకటికి మించి రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దూరాన్ని బట్టి ధర పెంచేసి పేదల అవసరాన్ని ఆసరాగా చేసుకుని జేబులు నింపుకొంటున్నారు. సరిహద్దు దాటి ఇసుకను రవాణా చేయరాదని స్పష్టమైన ఆదేశాలున్నా స్థానిక చిరునామాతో బిల్లులు రాయించుకుని తమిళనాడుకు తరలించి విక్రయిస్తున్నారు. స్థానికంగా వ్యవసాయ పొలాలు, వాగులు వంకల్లోని ఇసుకను స్థానికంగా ఉన్న నాయకులు అక్రమంగా దోచుకుంటున్నారు. ప్రభుత్వ అభివృద్ధి పనులు, జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాల కోసం స్థానికంగా గుర్తించిన ఇసుక నిల్వలను ఇదే అదనుగా కొందరు అక్రమంగా తరలించి విక్రయిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాల్సి సంబంధిత శాఖల సిబ్బంది పట్టించుకోవడం లేదు. పూతలపట్టు మండలం వావిల్‌తోట వద్ద ఇటీవల ఇసుక తవ్వకాలు ప్రారంభించారు. పరిసర గ్రామాల ప్రజలకు ఇచ్చేది ఒకింత అయితే దూర ప్రాంతాల నుంచి వాహనాలు వచ్చి ఇక్కడ ఇసుక తీసుకెళుతున్నాయి. ఏదో ఒక గ్రామం చిరునామా బిల్లులో నమోదు చేసి, ఇష్టం వచ్చిన చోటకు తీసుకెళ్లి విక్రయిస్తున్నారు. లోడింగ్ సమయంలో మొదటి లోడుకు ఇచ్చిన బిల్లుతోనే మరికొన్ని తరలిస్తున్నారు. దీంతో అక్రమం అంతకంత జరుగుతోంది. యాదమరి మండలంలోని వాగులు వంకల్లోని ఇసుకను జేసీబీలు, ట్రాక్టర్లతో తవ్వి ఒకచోట నిల్వ చేస్తు న్నారు. రాత్రి వేళ తమిళనాడుకు, పరిసర గ్రామాలకు తరలించి విక్రయిస్తున్నారు. జీడీనెల్లూరు మండలం కొట్రకోన, నందనూరు, చిత్తూరు గ్రామీణ మండలం ఎన్.ఆర్.పేట సమీపంలోని ఇసుక నిల్వలున్నాయి. ఓప్రైవేటు సంస్థ ఇసుక తవ్వకాలకు అనుమతి పొంది నా అది నామమాత్రమే. కొందరు రాజకీయ నాయకులు ఇష్టానుసారం ఇసుకను తవ్వి తరలిస్తున్నారు. నగరి నియోజకవర్గ పరిధిలో జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణ అవసరాల కోసం ఏకాంబరకు ప్పం, ఓజీకుప్పం, మిట్టపాలెం వద్ద ఇసుక నిల్వలను గుర్తించి తవ్వుకునేందుకు అనుమతినిచ్చారు. అక్కడ గృహనిర్మాణశాఖ, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సంతకాలతో ఎన్ని లోడ్‌లనే వివరాల తో పర్మిట్లు ఇస్తేనే తీసుకెళ్లాలి. కొట్రకోన,బీఎన్ ఆర్‌పేట, అనంతా పురం, ఆనగల్లు, వావిల్ తోట, ముత్తుకూరు, నందనూరు వద్ద ఇసుక తవ్వకాలు చేపట్టారు.

# ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు



దస్తురాబాద : బీఆర్ఎస్ హయాంలోనే ప్రతి ఇంటికీ ఏదో ఒక రూపంలో సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖా నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన 29 కళ్యాణలక్ష్మి, రూ. 3 లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ముస్లింలకు రంజాన్ తోఫాను ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులతో కలిసి పంపిణీ చే శారు. అంతకుముందు మండల కేంద్రంలో దొమ్మరి సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ. 2 లక్షల ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేశారు. మున్యాల తండాలోని భీమన్న గుడికి మట్టిరోడ్డు నిర్మాణం కోసం ఆమె భూమిపూజ చేశారు. ఎలక్షన్లు దగ్గర పడుతున్నాయని, గ్రామాల్లో బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పర్యటిస్తూ లేనిపోని మాటలు చెబుతున్నారని, వారి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూ చించారు. పని చేసే ప్రభుత్వాన్ని గుర్తించి, బీఆర్ఎస్ వెంట ప్రజలు ఉండాలని కోరారు. కాగా, ఎమ్మెల్యేకు వీవోఏలు వినతి పత్రం అం దజేశారు. పార్టీ బలోపేతానికి, గెలిపించడానికి ప్రతి కార్యకర్త సైనికు డిలా పని చేయాలని ఎమ్మెల్యే అజ్మీరా రేఖా నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో ఆమె సమావేశం నిర్వహించారు. పార్టీ కోసం మనందరం కష్టపడాలని పేర్కొన్నారు. ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్‌దే గెలుపు అని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ లను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ శారద-శ్రీనివాస్, ఎంపీపీ సింగరి కిషన్, వైస్ ఎంపీపీ భూక్యా రాజు నాయక్, మండల కో-ఆప్షన్ సభ్యుడు ముస్తాఫా, ఎంపీటీసీ వెడ్మా మాన్కు, దుర్గం సునీత-రాజలింగం, సర్పంచ్‌లు నిమ్మతోట రాజమణి-శివయ్య, దుర్గం శంకర్, ముష్కే అంజన్న, నాగావత్ సురేశ్ నాయక్, ఉప సర్పంచ్ మాణిక్యరావ్, తహసీల్దార్ లక్ష్మి, ఎంపీడీవో విజయ్ భాస్కర్ రెడ్డి, డీటీ తెలంగ్‌రావు, ఆర్ఐ పీవీ నర్సయ్య,బీఆర్ఎస్ మండలా ధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి ముడికే ఐలయ్య యాదవ్, రాజనర్సయ్య, రైతు బంధు గ్రామ అధ్యక్షులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# కంటితుడుపుగానే పరిహారం



సిరిసిల్ల : యాసంగి పంట చేతికి వచ్చే దశలో అకాల వర్షం, వడగండ్లతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం మంజూరు చేసింది. పంట నష్టం సర్వేలో 33 శాతం పంట దెబ్బతింటేనే పరిహారం కిందికి రావడంతో చాలా మంది రైతులకు నిరాశే ఎదురైంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మండలాల్లో రైతులు యాసంగిలో అకాల వర్షానికి పెద్ద ఎత్తున పంట దెబ్బతిన్నా కంటి తుడుపు సాయం మంజూరైందని రైతులు భావిస్తున్నారు.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో గత నెల 17 నుంచి 21వ తేదీ వరకు వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటల్లో 219 మంది రైతులకు సంబంధించి 192 ఎకరాల్లో నష్టం వాటిల్లిన దానికి ప్రభుత్వం ప్రకటించిన ఎకరానికి పది వేల చొప్పున రూ. 19.20 లక్షలు పరిహారం ప్రకటించారు. కేవలం ఐదు మండలాలకు సంబంధించిన రైతులకు మాత్రమే పరిహారం అందించనున్నారు. మిగతా మండలాల్లో కొద్ది మేరకు పంటలు దెబ్బతినా వాటిని పరిగణలోకి తీసుకోలేదు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో వర్షాలకు పంట నష్టపోతే కేవలం ఐదు మండలాలకే పరిహారం అందించారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ సర్వేలో ప్రభుత్వం నిబంధనల ప్రకారం 33 శాతం పంట నష్టం జరిగితేనే గుర్తిస్తారు. యాసంగిలో అన్ని మండలాల్లో పంటల్లో వరి, మొక్కజొన్న, మామిడి దెబ్బతింది. జిల్లాలో యాసంగిలో 1.72 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు. ఇందులో ప్రధానంగా వరి 1.70 లక్షల ఎకరాలు, మొక్కజొన్న 753 ఎకరాలు, నువ్వులు 167 ఎకరాలు, గోధుమ 87 ఎకరాల్లో సాగైంది. అల్పపీడన ప్రభావంతో వడగండ్ల వర్షానికి జిల్లాలో 5 వేల ఎకరాల వరకు వరి, 290 ఎకరాల వరకు మామిడితో పాటు మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయని ప్రాథమికంగా అంచనా ఉంది. ప్రభుత్వం మాత్రం జిల్లాలోని 219 మంది రైతులకు 192 ఎకరాలు రూ. 19.20 లక్షల పరిహారం మంజూరు చేశారు. 90 రోజుల్లో బాధిత రైతు ఖాతాల్లో డబ్బులు జమకానున్నాయి. వర్షాలు, వడగండ్లు, ఈదురు గాలులతో అరుగాలం కష్టపడి పండించిన పంటలు ప్రతి యేటా చేతికి అందకుండానే పోతున్నాయి. గత మూడేళ్లుగా పంటలు దెబ్బతిన్న ప్రతిసారి వ్యవసాయ శాఖ సర్వే చేయడం, నివేదికలు ప్రభుత్వానికి పంపించినా పరిహారం మాత్రం అందడం లేదు. గతంలో దెబ్బతిన్న పంటలకు ఎంతో కొంత పరిహారం ప్రభుత్వం అందించేది. అధిక వర్షాలు, వడగండ్లతో ఖరీఫ్, రబీ ప్రతి సీజన్‌లోనూ రైతులు పంట నష్టాన్ని చవిచూస్తున్నారు. గతంలో జిల్లాలో సిరిసిల్ల, చందుర్తి, వేములవాడ, రుద్రంగి, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ముస్తాబాద్, తంగళ్లపల్లి, ఇల్లంతకుంట, బోయినపల్లి మండలాల్లో వరి, పత్తి, ఇతర పంటలు దెబ్బతిన్నాయి. ప్రభు త్వానికి పంపిన నివేదిక ప్రకారమే 3,653 మంది రైతులకు సంబంధించి 2021- 22 సంవత్సరంలో 1195 హెక్టార్ల వరకు పంట నష్టానికి సంబంధించి రూ. 2.52 కోట్లు నష్టం వాటిల్లినట్లు ఉన్నది. ఇప్పటి వరకు వాటికి సంబంధించిన ఊసే లేదు. పంటలు దెబ్బతిన్న ప్రతిసారి ఎకరానికి రూ. 15 నుంచి 20 వేల వరకు నష్టపోతున్నారు. ఈ సారి యాసంగి సీజన్‌లో రైతులు పంటనష్టం కేసీఆర్ పంట నష్టాన్ని పరిశీలించి ఎకరానికి రూ పది వేల పరిహారం ప్రకటించారు. గతంలో జాతీయ విపత్తు కింద ఇచ్చిన పంటనష్టం ఇన్‌పుట్ సబ్సిడీ జీవో ముగిసి దాదాపు మూడేళ్లు దాటిపోయింది. అప్పటి నుంచి పకృతి కన్నెర్ర చేసి పంటనష్టం వాటిల్లినా నివేదికలకే పరిమితం అవుతూ పరిహారం కోసం రైతులు ఎదురు చూసే పరిస్థితి నెలకొంది.

# సర్పంచులు, ఎంపీటీసీలపై చిన్నచూపు



హుస్నాబాద్ం : బీఆర్ఎస్ పార్టీలో తమకు గుర్తింపు కరువైందని, ఎమ్మెల్యే కొందరికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ తమను చిన్నచూపు చూస్తున్నారని హుస్నాబాద్ మండల సర్పంచులు, ఎంపీటీసీలు వాపోయారు. గెలిచిన నాటి నుంచి తాము చేపట్టిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తమ సమస్య తీర్చాలని పలుమార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లినా స్పందించడం లేదని ఆందోళన చేపట్టారు.హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మానస ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎసకు చెందిన సర్పం చులు మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించారని, కానీ వారి విశ్వాసాన్ని పొందలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగేళ్లు పూరైనా కనీసం ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వలేకపోయామని, కొత్తగా పింఛన్లు లేవని, దళితబంధు, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరు లేదని వాపోయారు. గ్రామాల్లో నిర్మించిన సీసీ రోడ్లు, మురుగు కాలువల పనుల బిల్లులు చెల్లించడం లేదని, పంచాయతీ ట్రాక్టర్ల నిర్వహణ భారంగా మారిందని తమ గోడును వెల్లబోసుకున్నారు. ఎంపీటీసీలకు ప్రత్యేక ని?ధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు చెప్పుకుందామంటే ఎమ్మెల్యే మండల సమావేశానికి హాజరుకావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పల్లెప్రగతిలో చేపట్టిన అభివృద్ధి పనులు ఆగిపోయాయని తెలిపారు. ఎనిమిది నెలల నుంచి అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు రావడం లేదన్నారు. పంచాయతీ కార్మికులకు ఆరుమాసాల వేతనాలు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. ఈ డిమాండ్లను వారం రోజులలోపు ప్రభుత్వం తీర్చే విధంగా ఎమ్మెల్యే కృషి చేయాలని, లేదంటే మూకుమ్మడి రాజీనామాలకు సిద్ధంగా ఉన్నట్లు సర్పంచులు, ఎంపీటీసీలు ఎంపీపీ లకావత్ మానసకు తమ సమస్యల డిమాండ్ల పత్రాన్ని అందజేశారు.

## పంచాయతీ కార్మికులకు
# కనీసవేతనం అమలు చేయాలి




గజ్వేల్, : గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. గజ్వేల్ పట్టణంలోని పాలకేంద్రం నుంచి సంగాపూర్ కమాన్ మీదుగా ఐవోసీ వరకు ర్యాలీ నిర్వహించి, ఐవోసీ గేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ఏవో అహ్మద్ హుస్సేన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ.. ఐదు నెలలుగా జీతాలు ఇవ్వకుంటే గ్రామపంచాయతీ కార్మికులు ఎలా బతుకుతారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత ఐదేళ్లుగా వేతనాలు పెంచకుండా జీపీ కార్మికులను ప్రభుత్వం వేధింపులకు గురిచేస్తున్నదని, రూ. 8,500లతో కుటుంబం ఎలా గడుస్తుందని ప్రశ్నించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీల్లో పనిచేసే కార్మికుల్లో 99శాతం మంది దళిత, నిరుపేదలేనని, వారికి కనీసం గ్రామాల్లో కనీసం అప్పులు కూడా పుట్టడం లేదన్నారు. ప్రతి నెలా ఇవ్వవలసిన సబ్బులు, నూనెలు సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇవ్వడం లేదని, బీమా సౌకర్యం కల్పించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని బకాయిపడిన వేతనాలను అందించాలని డిమాండ్ చేశారు.

సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన 30శాతం పీఆర్‌సీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. వారితో గ్రామపంచాయతీ కార్మిక సంఘం నాయకులు యాదగిరి, బాబురావు, ఎల్లం, కనకవ్వ, రేణుక, బాలమణి, నగే?శ్, నాగరాజు, జహంగీర్, లక్ష్మి, గణేశ్, చెన్నయ్య, అనిల్, శ్రీనివాస్,. పోశయ్య, అర్జున్ తదితరులున్నారు.

# పంట నష్ట పరిహారం ఏది..?



కరీంనగర్ :అధైర్యపడకండి.. నేనున్నాను.. అన్న ముఖ్యమంత్రి అన్న మాటల తో గుండె ధైర్యాన్ని పెంచుకున్న రైతులలో మెల్లమెల్లగా అది సడలి పోతున్నది. మార్చి చివరి వారంలో కురిసిన అకాల వర్షాలతో తీవ్ర పంట నష్టం జరిగింది. వరి, మొక్కజొన్న నేలవాలగా, మామిడి కాయలు రాలిపోయాయి. వాటర్ మిలన్, మస్క్ మిలన్ లాంటి తోటలు చేతికి రాకుండా పోయాయి. అకాల వర్షాలతో రైతులు నష్ట పోయారన్న విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి వెంటనే స్పందిం చారు. మార్చి 23న జిల్లాల్లో పర్యటించి నష్టపోయిన పంట చేల వద్దకు వచ్చి రైతులను పరామర్శించి వారికి జరిగిన నష్టాల గురించి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని, తానున్నానని భరోసా నింపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎకరాకు 10 వేల రూపాయల సహాయం అందిస్తామని ప్రకటించారు. నష్టపోయిన రైతులు కోలుకునేందుకు ఈ సహాయం తోడ్పడుతుందని, గతంలో మాదిరిగా ఏళ్ల తరబడి ఎదురుచూడకుండా వారం రోజుల్లో పంట నష్టానికి ప్రభుత్వ సాయం అందుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 2,28,258 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారని, ఇందు కోసం వెంటనే 228 కోట్లు మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. ముఖ్యమంత్రి ప్రకటనతో పంట నష్టం జరిగిన విషయాన్ని కూడా మర్చిపోయి రైతులు ఎంతో ఆనందపడ్డారు. వారం రోజుల్లోగా తమకు జరిగిన నష్టానికి ప్రభుత్వ సాయం అందుతుందని ఆశించారు. ముఖ్యమంత్రి హామీ ఇచ్చి వెళ్లి 27 రోజులు గడిచినా ఆ సహాయం ఎప్పుడు అందుతుందో రైతులకు అర్థంకాని పరిస్థితి ఎదురవుతున్నది. గ్రామాల్లో తిరిగే వ్యవసాయ విస్తరణ అధికారుల నుంచి మొదలుకొని జిల్లాస్థాయి అధికారుల వరకు, ఇతర అధికారులు కూడా పంట నష్టం సహాయం ఎప్పుడు వస్తుందని అడిగితే మౌనమే సమాధానమ వుతున్నదని రైతులు అంటున్నారు. జిల్లాలో మార్చి చివరి వారంలో కురిసిన వర్షాలతో 13,500 ఎకరాల్లో వరి, 7,800 ఎకరాల్లో మొక్కజొన్న, 1600 ఎకరాల్లో మామిడి తోటలు, 250 ఎకరాల్లో వాటర్ మిలన్, మస్క్ మిలన్ తోటలు నష్ట పోయాయని వ్యవ సా యాధికారులు ప్రాథమిక నివేదికలిచ్చారు. ఈ నివేదికల ప్రకారం ఆయా రైతులకు 23 కోట్ల రూపాయల మేరకు సహాయం అందుతుందని అందరూ ఆశించారు. ఆ తర్వాత లెక్కలు మారాయనే విషయం తెలిసి రైతులు ఆందోళనకు గురవుతున్నారు. వడగళ్ల వానకు వరి, మొక్కజొన్న నేల పడిపోయినా పంట నష్టం ఏమి ఉండదని, కొద్ది ఎకరాల్లో మాత్రమే నష్టం జరిగిందని వ్యవసాయాధికారులు రిపోర్టులు పంపించారని రైతులు ఆందోళన చెందుతున్నారు. 30 శాతం పంట నష్టం జరిగితేనే దానిని నష్టంగా పరిగణిస్తామని, ఆ మేరకు జిల్లాలో నష్టం జరగలేదని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారని మండలాల్లో రైతులు వాపోతున్నారు. జిల్లాలో 8,000 నుంచి 9,000 ఎకరాల్లో మాత్రమే పంట నష్టాన్ని నమోదు చేశారని సమాచారం అందుకున్న రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఎన్ని ఎకరాల్లో పంట నష్టపోయింది, ఏయే రైతులకు ఎంత నష్టం వాటిల్లింది వివరాలను వ్యవసాయశాఖ వెల్లడించకుండా రహస్యంగా ఉంచాల్సిన అవసరం ఏమున్నదని రైతులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు ప్రభుత్వానికి పంపించిన నివేదిక మేరకైనా ఆర్థిక సహాయంఎప్పుడు అందుతుందంటే జవాబిచ్చేవారే లేకుండా పోయారని రైతులువాపోతున్నారు. వర్షాలకు నేలవాలిన వరి పొలాల్లో, మొక్కజొన్నచేలలో దిగుబడి తగ్గుతుందని, ఆశించిన మేరకు పరిహారం రాదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో కొంత పంట వచ్చినా అది బాగున్నట్లుగానేగుర్తిస్తూ వ్యవసాయశాఖ అధికారులు అన్యాయం చేస్తున్నారని రైతులు విమర్శిస్తున్నారు. ప్రాథమిక అంచ నాలంటూ వ్యవసాయశాఖ ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక మేరకే పంట నష్టానికి ఆర్థికసహాయం అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. వ్యవసాయశాఖ వెంటనే పంట నష్టం వివరాలను, రైతుల వివరాలను, వారికి అందే సహాయం వివరాలను వెల్లడించి కార్యాలయాల వద్ద రైతులు చూసుకునేందుకు వీలుగా ఉంచాలని వారు కోరుతున్నారు.

# రైల్వే లాజిస్టిక్స్‌హబ్‌పై అవగాహన ఏదీ!



తూప్రాన్: మెదక్ జిల్లా తూప్రాన్-మనోహరాబాద్ మండలాల్లో హెచ్ఎండీఏ పరిధిలో రైల్వే లాజిస్టిక్స్‌హబ్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకోసం రైల్వేట్రాక్‌కు సమీపంలో ఉన్న భూములను ల్యాండ్‌పూలింగ్ ద్వారా సేకరించాలని ప్రతిపాదించింది. ఈమేరకు స్పెషల్ చీఫ్ సెక్రటరీ, మెట్రోపాలిటన్ కమిషనర్ (హెచ్ఎండీఏ) నుంచి జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు అందాయి. ప్రతిపాదిత భూములను పరిశీలించాలని తూప్రాన్ ఆర్డీవోను కలెక్టర్ ఆదేశించారు. రైతులు సుముఖత వ్యక్తంచేస్తే భూసేకరణ చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైల్వే లాజిస్టిక్స్‌హబ్ ఏర్పాటు కోసం రైల్వేట్రాక్‌కు సమీపంలో ఉన్న 806. 37 ఎకరాల భూమి సేకరించాలని గుర్తించారు. ఈ భూముల్లో రైల్వే రేక్ పాయింట్లు, స్టాక్‌లు నిల్వ చేసే గోదాములు నిర్మించాలని ప్రతిపాదించారు. ఇందుకోసం తూప్రాన్ మండలం బ్రాహ్మణపల్లి శివారులో సర్వే నంబర్లు 44, 45, 71 నుంచి 76, 78, 86 నుంచి 90, 97లోని 146.32 ఎకరాలు, వెంకటాపూర్ (పీటీ) శివారులోని సర్వే నంబర్లు 4 నుంచి 17, 19 నుంచి 68, 75, 79 నుంచి 145, 153 నుంచి 160, 213, 214లోని 531.38 ఎకరాలు సేకరించాలని ప్రతిపాదించారు. మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేట శివారులో సర్వే నంబర్లు 34 నుంచి 43, 224 నుంచి 240 వరకు ఉన్న 128.07 ఎకరాలు గుర్తించారు. పట్టా భూములను ల్యాండ్‌పూలింగ్ కింద సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అభివృద్ధి చేసిన అనంతరం మొత్తం భూమిలో రైతులకు 60 శాతం అప్పగించి.. మిగిలిన 40 శాతం ప్రభుత్వం తీసుకోవాలని ప్రతిపాదించారు.రైల్వే లాజిస్టిక్స్‌హబ్ ఏర్పాటు కోసం ల్యాండ్‌పూలింగ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంపై రైతుల నుంచి వ్యతిరేకత ఎదురవుతున్నది. భూసేకరణ విషయం బయటకురావడంతో ప్రతిపాదిత గ్రామాల్లో రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. సాగు భూములు తీసుకుంటే జీవనోపాధిని కోల్పోతామని వాపోతున్నారు. భూసేకరణ చేపట్టవద్దని వెంకటాపూర్ (పీటీ), బ్రాహ్మణపల్లి, లింగారెడ్డిపేట గ్రామాలకు చెందిన రైతులు ఇటీవల కలెక్టర్‌కు విన్నవించారు. ల్యాండ్‌పూలింగ్ పథకంపై రైతులకు అవగాహన కల్పించడంలో అధికార యంత్రాంగం విఫలమైంది. ఈ పథకం కింద పట్టా భూములు సేకరిస్తే అభివృద్ధి చేసిన భూమిలో 60 శాతం తిరిగి రైతులకే కేటాయిస్తారు. ఆ విషయాన్ని రైతులకు వివరించడంలో అధికారులు విఫలమయ్యారు. అభివృద్ధి చేసిన అనంతరం భూముల విలువ పెరుగుతుందని, 60 శాతం భూమి తిరిగి రైతులకే రావడంతో లాభం ఉంటుందని చెప్పలేకపోతున్నారు. కచ్చితమైన సమాచారంతో రైతులకు అవగాహన కల్పిస్తే భూములిచ్చేందుకు ముందుకువచ్చే అవకాశం ఉంటుంది. రైల్వే లాజిస్టిక్‌హబ్, రేక్‌పాయింట్ ఏర్పాటయితే చుట్టుపక్కల భూమల విలువ కూడా పెరుగుతుంది. రైల్వే లాజిస్టిక్స్‌హబ్ ఏర్పాటు చేసేందుకు పట్టా భూములు సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిసింది. ఇందుకోసం ఎకరాకు రూ. 15 లక్షల లోపే పరిహారం ఇస్తారని రైతులు చర్చించుకుంటున్నారు. ల్యాండ్‌పూలింగ్‌పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. భూములను అభివృద్ధి చేసిన అనంతరం రైతులకు ఎకరాకు 1,800 గజాలు చొప్పున ఇస్తేనే అంగీకరిస్తాం.

# పోలవరంతో మునకే



భద్రాచలం, : పోలవరం ప్రాజెక్టుతో భద్రాచలంతో పాటు సమీప గ్రామాలకు ముంపు ముప్పు పొంచి ఉందని సాగునీటిరంగ నిపుణులు చేస్తున్న హెచ్చరికలు అక్షరసత్యాలని తేలింది. ఈ బహుళార్థకసాధక ప్రాజక్టుతో తెలంగాణ పరిధిలోని భద్రాచలం, బూర్గంపాడు సహా సమీప గ్రామాలకు ముంపు ప్రమాదం ఉంటుందని ఏపీ ప్రభుత్వం అంగీకరించింది. దీనిపై గతంలోనే పలు మార్లు సాగునీటి ఇంజనీరింగ్ నిపుణులు ప్రొఫెసర్ శివాజీరావు, విద్యాసాగర్‌రావు, వెంకటరెడ్డిలు హెచ్చరించారు. భద్రాద్రి ఏజెన్సీవాసులు సైతం రెండు దశాబ్దాలుగా పోలవరం ముంపు సమస్యపై గొంతెత్తుతున్నారు. అయినా ఎవరూ ఈ ప్రాంతవాసుల మొరను ఆలకించలేదు. గతంలోనే మణుగూరు భారజల కర్మాగారం, భద్రాచలం రామాలయ పరిసర ప్రాంతాల్లో సర్వే చేసి ముంపునకు గురయ్యే ప్రాంతాలను గుర్తించాలని పీపీఏ, ఏపీఈలను సీడబ్ల్యూసీ ఆదేశించింది. కానీ ఏపీ మాత్రం ఇప్పటి వరకు అందులో కేవలం ఒక్క బూర్గంపాడు ముంపునకు సంబంధించిన సమాచారం మాత్రమే తెలంగాణకు అందజేసింది. సీడబ్ల్యూసీ సూచించిన విధంగా సంయుక్త సర్వేతో పాటు అయితే ఇంతకాలం పోలవరం ప్రాజెక్టు వల్ల ముంపు లేదని వాదిస్తూ వచ్చిన ఆంధ్రప్రదేశ ప్రభుత్వం కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ) ఆదేశాల నేపథ్యంలో ఎట్టకేలకు పోలవరంతో భద్రాచలం, బూర్గంపాడు పరిసర గ్రామాలకు ముంపు ముప్పు పొంచి ఉన్నమాట వాస్తవమేనని అంగీకరించింది. పోలవరం బ్యాక్‌వాటర్‌పై సీడబ్ల్యూసీ ఆదేశాలకు అనుగుణంగా ఏపీ ప్రభుత్వం ఒక మ్యాప్‌ను తెలంగాణకు అందించింది. పోలవరంలో 150అడుగులు(45.72 మీటర్ల)వద్ద నీటిని నిల్వ చేసినప్పుడు బూర్గంపాడు, భద్రాచలం పరిసరాల్లో ఉన్న ఆరు గ్రామాలపై ముంపు ప్రభావం ఉంటుందని తేలింది. గతంలోనే మణుగూరు భారజల కర్మాగారం, భద్రాచలం రామాలయ పరిసర ప్రాంతాల్లో సర్వే చేసి ముంపునకు గురయ్యే ప్రాంతాలను గుర్తించాలని పీపీఏ, ఏపీఈలను సీడబ్ల్యూసీ ఆదేశించింది. కానీ ఏపీ మాత్రం ఇప్పటి వరకు అందులో కేవలం ఒక్క బూర్గంపాడు ముంపునకు సంబంధించిన సమాచారం మాత్రమే తెలంగాణకు అందజేసింది. సీడబ్ల్యూసీ సూచించిన విధంగా సంయుక్త సర్వేతో పాటు ఇతర అంశాలపై ఇప్పటికీ ఏపీ ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తుండటం పట్ల విమర్శలు వినిపిస్తున్నాయి. ఎంతో కాలంగా ముంపు ప్రమాదం పొంచి ఉందని ఆవేదన చెందుతున్న భద్రాచలం ఏజెన్సీవాసులు తాజాగా ఏపీ ప్రభుత్వమే దీన్ని అంగీకరించడంతో ఇకనైనా ముంపు నుంచి రక్షణ కల్పించేందుకు సత్వర చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. సాగునీటి ఇంజనీరింగ్ నిపుణులు ప్రొఫెసర్ శివాజీరావు, విద్యాసాగర్‌రావు, వెంకటరెడ్డిలు హెచ్చరించారు. భద్రాద్రి ఏజెన్సీవాసులు సైతం రెండు దశాబ్దాలుగా పోలవరం ముంపు సమస్యపై గొంతెత్తుతున్నారు. అయినా ఎవరూ ఈ ప్రాంతవాసుల మొరనుపోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే బ్యాక్‌వాటర్ కారణంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని గ్రామాలతో పాటు చత్తీసగఢ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన సరిహద్దుల్లోని గోదావరి నదీ పరివాహాక గ్రామాలు ముంపునకు గురికానున్నాయి. అయితే ఈ ముంపు ప్రభావం భారీగానే ఉంటుందని ఆందోళన వ్యక్తమవుతున్న నేథ్యంలో మరోసారి వర్షాకాలం సీజనలోపు సంయుక్త సర్వే నిర్వహించాలనే డిమాండ్ వినిపిస్తోంది. తద్వారా ముంపు ఎంత మేరకు ఉంటుందనేది అధికారికంగా గుర్తించి తక్షణ చర్యలు చేపడితే భద్రాచలం, బూర్గంపాడు పరిధిలో ముంపు బెడద తప్పే అవకాశం ఉంటుంది. నాణ్యతతో పనులను పూర్తి చేస్తేనే ముంపు ముప్పు తొలుగుతుందని ఈ ప్రాంతవాసులు అభిప్రాయపడుతున్నారు.

# భగీరథలో తగ్గుతున్న నీటి సరఫరా

కొల్లాపూర్: రోజురోజుకు నీటి సరఫరా తగ్గుతుండటంతో ఆందోళన నెలకొంది. మార్చి నుంచి ఏప్రిల్, మే, జూన్, జులై నెలలు కీలకంగా ఉన్నాయి. ఈ కాలానికి 5 టీఎంసీల నీళ్లు కావాల్సి ఉంది. నేటికి కూడా సంబంధిత అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టలేదు. భగీరథ పథకానికి ప్రధానమైన కృష్ణానదిలో శ్రీశైలం తిరుగుజలాలు వేగంగా తగ్గిపోతున్నాయి. వేసవిలో మాత్రం తాగునీటికి కటకట తప్పదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొల్లాపూర్ మండలం ఎల్లూరులో మిషన్ భగీరథ పథకం ద్వారా 6 జిల్లాలు (మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల, వికారాబాద్) పరిధిలోని 19 పురపాలికలు, 4 వేల గ్రామాలకు పైగా ప్రజలకు తాగునీటి సరఫరా చేయాలి. ఎంజీకేఎల్‌ఐలోని ఎల్లూరు లిఫ్ట్ ద్వారా భగీరథకు నీటిని అందిస్తున్నారు. ప్రస్తుతం ఎల్లూరు రేగుమాన్‌గడ్డ తీరంలో శ్రీశైలం తిరుగుజలాలు 10వ తేదీ శుక్రవారం నాటికి 830 అడు గుల మేర నిల్వ జలాలున్నాయి. 800 నుంచి 820 అడుగుల వరకు నీటి నిల్వ ఉంటేనే ఎత్తిపోసుకోవడానికి అవకాశం ఉంటుంది. ప్రస్తుతం 30 అడుగుల మేర తిరుగుజలాలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లోనూ ఇప్పటికీ మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల (ఎంజీకేఎల్ఐ) నుంచి పొలాలకు సాగునీరందిస్తున్నారు. భగీరథకు నీటిని సరఫరా చేసే ఎల్లూరు జలాశయం సామర్థ్యం కేవలం 0.35 టీఎంసీలే. గ్రామాల్లో ప్రతి మనిషికి 100 లీటర్లు, పురపాలికలో 135 లీటర్ల ప్రకారం ప్రతిరోజు ఇంటింటికి తాగునీరు అందించాల్సి ఉంది. ఎల్లూరు భగీరథ ద్వారా రోజు 637 లక్షల లీటర్ల నీటి సరఫరా కావాల్సి ఉన్నా.. 560 లక్షల లీటర్ల జలాలు సరఫరా అవుతున్నాయి. ఒక్క కొల్లాపూర్ నియోజకవర్గంలోని 7 మండలాలు, పురపాలికకు 31 లక్షల లీటర్ల తాగునీటిని శుద్ధి చేసి సరఫరా చేయాల్సి ఉంది. కానీ శుక్రవారం నుంచి 25 లక్షల లీటర్ల నీటి సరఫరా మాత్రమే అవుతుండటం గమనార్హం. దీనికి కారణం ప్రధానంగా లీకేజీలు, అసంపూర్తి పనుల వలన నీటి వృథా కొనసాగుతోంది. 34 టీఎంసీల నీటి ఎత్తిపోత.. : ఎంజీకేఎల్‌ఐలోని ఎల్లూరు లిఫ్ట్ నుంచి మంగళవారం వరకు 34 టీఎంసీల నీటిని పంపులతో ఎల్లూరు జలాశయంలోకి ఎత్తిపోసినట్లు నీటిపారుదలశాఖ కొల్లాపూర్ డీఈ లోకిలాల్ చెప్పారు. 40 టీఎంసీల నీటి ఎత్తిపోతల లక్ష్యంగా ఉందన్నారు. ప్రస్తుతం 1, 2, 4 పంపులతో నీళ్ల ఎత్తిపోతల కొనసాగుతోంద%రి%న్నారు. 3వ పంపు మోటారుకు మరమ్మతులు జరుగుతున్నాయన్నారు. సాంకేతిక కారణాలతో 5వ మోటారు పని చేయడం లేదన్నారు. ఎల్లూరు



రేగుమాన్‌గడ్డ తీరంలో శ్రీశైలం తిరుగుజలాల నీటినిల్వ తగ్గిపోతోందని అయినా సాగు, తాగునీటికి నీటిసరఫరా చేస్తున్నామని డీఈ పేర్కొన్నారు. వేసవిలో తాగునీటి అవసరాల దృష్ట్యా సాగు నీటికి నీటి సరఫరా నిలిపివేతకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. వేసవిలో ప్రజలు నీటిని పొదుపుగా వాడుకొని సహకరించాలని డీఈ కోరారు. ఈ నెలలోనే ఎండలు మండిపోతున్నాయి. తాగునీటి అవసరాలు కూడా పెరిగాయి. ఈ పరిస్థితుల్లో కొల్లాపూర్ పురపాలికకు 4 లక్షల లీటర్ల నీటి సరఫరా రోజు చేయాల్సి ఉండగా 2.50 లక్షల నీటిసరఫరా మాత్రమే జరుగుతోంది. దీనివలన విలీన గ్రామాలు, శివారు గ్రామాల్లో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. ఇక మిగతా 6 జిల్లాల పరిధిలోని పురపాలిక, గ్రామాల ప్రజలకు 637 లక్షల లీటర్ల నీటి సరఫరాకు గాను 5.80 లక్షల నీటి సరఫరా జరుగుతోంది. ఏడాది పాటు 365 రోజులకు భగీరథకు 7.76 టీఎంసీల నీటి కేటాయింపు ఉంది. నిత్యం 0.56 నుంచి 0.60 టీఎంసీల వరకు నీళ్లను వాడుకుంటున్నారు. ఇప్పటికే 75 శాతం వరకు టీఎంసీల నీళ్లను భగీరథకు వాడుకున్నారు. ఈ వేసవిలో మాత్రం 5 టీఎంసీల నీళ్లు భగీరథకు కావాల్సి ఉంది. ఇప్పటి నుంచే తాగునీటి సరఫరాపై, ప్రత్యామ్నాయ చర్యలపై దృష్టి పెట్టకపోతే మే నుంచి తాగునీటి సమస్య తీవ్రం కావొచ్చని నిపుణులు, ప్రజలు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రామాల్లో చేతిపంపు బోర్లు, తాగునీటి పథకాలను వినియోగంలోకి తెచ్చేలా చర్యలు చేపట్టాలంటూ ప్రజలు కోరుతున్నారు.

# ఇసుక వ్యాపారంలో కొత్త మోసం

వరంగల్ : గోదావరి ఇసుక మాటున వ్యాపార దందా జోరుగా సాగుతోంది. నగరాల్లో ఇళ్లు, భవన నిర్మాణాలు పెద్ద ఎత్తున సాగుతుండడం అక్రమార్కులకు కలిసివస్తోంది. 'గోదావరి' పేరుతో స్థానిక వాగుల్లోని ఇసుకను అమ్ముతూ నిర్మాణదారుల నుంచి భారీగా వసూలు చేస్తున్నారు. ట్రాక్టర్‌ను రూ.5-6 వేలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ మర్మం తెలియని సామాన్యులు గోదా వరి ఇసుకనే కొనుగోలు చేస్తున్నామంటూ భ్రమ పడి భారీ ధర వెచ్చించి మోసపోతున్నారు. ఇసుకను అక్రమంగా కుప్పలు పోసి నిల్వ చేయడం చట్ట విరుద్ధం. అక్రమాల నియంత్రణకు ప్రభుత్వం పాలసీని రూపొందించి ఇసుక వ్యాపారాన్ని తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ సంస్థ(టీఎస్ఎండీసీ)కి అప్పగించింది. నిర్మాణాలు చేసుకునేవారు ఆ సంస్థలో రిజిస్ట్రేషన్ అయిన లారీల (వాహనాల) నెంబర్లపై సంస్థ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకోవాలి. ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకుంటే 18 టన్నుల (12 టైర్ల లారీ) ఇసుక రూ.10-11 వేల ధర ఉంటుంది.. సన్నపు రకం ఇసుకకు అదనంగా మరో రూ.వెయ్యి ఎక్కువ ధర పలుకుతోంది. రవాణా ఛార్జీలు వినియోగదారుడు భరించాలి. ఈ పద్ధతిన మాత్రమే గోదావరి ఇసుక అమ్మకాలు సాగాలి.. అక్రమ వ్యాపారులు.. టీఎస్ఎండీసీలో రిజిస్టర్ అయిన లారీల యజమానులు, డ్రైవర్లతో కుమ్మక్కై తప్పుడు పత్రాలతో ఇసుకను తెప్పించుకుంటున్నారు. టన్నుల కొద్ది ఇసుకను వారి ఇళ్ల వద్ద లేదంటే వారికి అనువైన స్థలాల్లో నిల్వ చేస్తున్నారు. నిర్మాణ పనులు చేసేవారికి డిమాండ్‌ను బట్టి ట్రాక్టర్‌కు రూ.5 నుంచి 6 వేల వరకు విక్రయిస్తున్నారు. ఇలా నర్సంపేటలో 25 ఈ దందా యథేచ్ఛగా



కొనసాగుతోంది. మహబూబాబాద్ జిల్లాలోని పలు ఏజెన్సీ మండలాల్లో గిరిజనేతరులు ఇసుక అమ్మకానికి అనుమతి ఉండదు. గూడూరు లాంటి చోట కూడా గోదావరి ఇసుక పేరుతో అమ్మకాలు సాగుతున్నాయి. ప్రభుత్వ అనుమతి పొందిన ఇసుక క్వారీల నుంచి నిత్యం వేలాది లారీలు వే బిల్లులపై కావాల్సిన వారికి రవాణా చేస్తుంటారు. అధికారులు ఎవరైనా పట్టుకుంటే వే బిల్లుల్లేకుంటే దానిని అక్రమ రవాణాగా భావించి ఇసుకను, వాహనాన్ని సీజ్ చేస్తారు. ఇలా తప్పుడు వే బిల్లులతో ఇసుకను తెచ్చి నర్సంపేటలో అక్రమ వ్యాపారుల వద్ద పట్టుకున్న సంఘటనలున్నాయి. కొందరు వ్యాపారులు గోదావరి ఇసుక మాటున వాగుల్లో, పంట భూముల్లో లభించే నాసి రకం ఇసుకను కలిపి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇదంతా తెలిసినా పలువురు రెవెన్యూ అధికారులు మామూళ్లు తీసుకొని చూడనట్టు వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

# ముంచుకొస్తున్న తాగునీటి ముప్పు



భూపాలపల్లి: నియోజకవర్గంలో శాయంపేట మినహా అన్ని మండలాలకు నిత్యం తాగునీరందిస్తున్న గణపురం మండలం గాంధీనగరం వద్దనున్న మిషన్ భగీరథ పథకానికి నీటి ముప్పు ముంచుకొస్తోంది. గణపురంలోని గణప సముద్రంలో నిర్మించిన ఇంటెక్‌వెల్ వద్ద నీరు రోజురోజుకు అడుగంటుతోంది. దీంతో వచ్చే వేసవిలో నీటి కొరత ఏర్పడే అవకాశాలున్నాయి. రెండేళ్ల క్రితం గణప సముద్రంలో ఇంటెక్‌వెల్‌ను నిర్మించారు. ఇక్కడి నుంచి పైపులైను ద్వారా భగీరథ పథకానికి నీటిని సరఫరా చేస్తారు. ఈ ప్రాజెక్టు గాంధీ నగరంలో ఉంది. అక్కడ నీటిని శుద్ధిచేసి గణపురం, రేగొండ, చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల, భూపాలపల్లిలోని కొన్ని గ్రామాలకు పైపులైన్ల ద్వారా తాగునీరు అందిస్తారు. ఇప్పటిదాకా అంతా సజావుగానే సాగింది. గతేడాది క్రాప్ హాలిడే ఇవ్వడంతో నీటి కొరత ఏర్పడ లేదు. ఈ సారి మాత్రం రైతులు మొత్తం 5 వేల ఎకరాల ఆయకట్టులో వరి పంటలు వేశారు. ఆ మేరకు చెరువు కింద అయిదు కాల్వలకు ఐబీ అధికారులు నీటిని పూర్తి స్థాయిలో విడుదల చేశారు. దీంతో 30 అడుగుల లోతు, నాలుగు మైళ్ల విస్తీర్ణంతో ఉన్న గణప సముద్రంలో ఇప్పటికే ఎనిమిది అడుగుల నీరు తగ్గింది. ఎంత కాదన్నా మరో మూడు నెలల పాటు కాల్వల్లోకి నీటిని విడుదల చేయాల్సిందే. ఈ క్రమంలో ఇటు వేసవికి తోడు అటు పంట పొలాలకు గణప సముద్రం లో నీరు ఇంటేక్ వెల్‌కు అందకుండా పోతాయి. ఇలాంటి పరిస్థితి వస్తుందనే అధికారులు ముందుగానే గణప సముద్రంలోకి గోదావరి జలా లను రప్పించాలని ప్రణాళిక రూపొందించారు. అప్పటి స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి రామప్ప చెరువు నుంచి గోదావరి జలాలను తెప్పించేందుకు గ్రావిటీ కెనాల్ నిర్మాణానికి రూ.18 కోట్లు మంజూరు చేశారు వంగపల్లివాణి చెరువు వద్దకే వచ్చాయి. ఇది విఫలం కావడంతో ప్రస్తుత ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నేరుగా గణప సముద్రంలోకి కాల్వను నిర్మించడానికి కేశవాపురం నుంచి గణప సముద్రం దాకా రూ.20 కోట్లను ఏడాదిన్నర క్రితం మంజూరు చేయించగా ఇంకా ఆ పనులే మొదలు కాలేదు.భగీరథ పథకాన్ని నడిపించడం ఎలా అని కొందరు అధికారులు అంటున్నారు. ప్రత్యామ్నా య మార్గాలు లేకపోవడంతో చెరువులోకి నీరు వచ్చే అవకాశా ల్లేవు. పంటలు పూర్తయ్యేలోపు ఇంటేక్ వెల్ వద్ద నీరు పూర్తి గా అడుగంటే అవకాశాలున్నాయి. గ్రావిటీ కాల్వ నిర్మించడానికి గుత్తేదా రులు ముందుకు రావడంలేదు. దాన్ని నిర్మిస్తే చెరువులోకి రామప్ప సరస్సు ద్వారా నీరు వదలవచ్చు. మేం కూడా గుత్తేదార్ల కోసం ఎదురుచూ స్తున్నాం. ఎవరు ముందుకొచ్చినా వెంటనే పనులు చేపడతాం.

# నోరూరే ఆహారం.. ఉపాధికి మార్గం



పాలమూరు:జిల్లాలో కొందరు మహిళలు ఆహార ఉత్పత్తి యూనిట్ల నిర్వహణలో సత్తా చాటుతున్నారు. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ, పీఎం ఆత్మనిర్భర్ పథకాల కింద రుణాలు పొందుతూ నిర్వహిస్తున్న యూనిట్లను మరింతగా విస్తృతపరిచే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన కింద ఇస్తున్న స్వల్ప వడ్డీ రుణాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. తమిళనాడుకు చెందిన భువనేశ్వరి కుటుంబం మహబూబ్‌నగర్‌లో స్థిరపడింది. తండ్రి ద్వారా తీపి చెకోడీల తయారీ నేర్చుకున్నారు. దశాబ్ద కాలంగా చెకోడీల తయారీ యూనిట్ నడుపుతున్నారు. గణేశ్‌నగర్‌లోని స్వర్ణశక్తి మహిళా సంఘంలో సభ్యురాలిగా చేరి స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ రుణాలు తీసుకుని యూనిట్‌ను అభివృద్ధి చేశారు. తీపి చెకోడీలను ప్యాకెట్లుగా చేసి 'ఓం శాంతి ఫుడ్స్' పేరుతో హోటళ్లు, బేకరీలు, కిరాణా దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. ఖర్చులు పోగా నెలకు రూ.30వేలకు పైగా ఆర్జిస్తున్నారు. దీన్‌దయాళ్ అంత్యోదయ యోజనకు తన యూనిట్‌ను ఎంపిక చేయడం ఆనందంగా ఉందని భువనేశ్వరి చెబుతున్నారు. తీపి పదార్థాల తయారీతో జడ్చర్లలో గుర్తింపు తెచ్చుకున్న పి.సుధ రాజరాజేశ్వరి మహిళా సంఘంలో సభ్యురాలు. బాదేపల్లి ఆర్టీసీ బస్టాండు ప్రాంతంలోని తన నివాసంలో దశాబ్దకాలంగా యూనిట్ నిర్వహిస్తూ చక్కెర, బెల్లం భక్ష్యాలు, బూందీ లడ్డూ, అరిసెలు ఇలా 10 రకాల తీపి వంటలు తయారు చేస్తున్నారు. ఆర్డర్లను బట్టి నిత్యం వివిధ రకాల ఆహార పదార్థాలు తయారు చేసి సరఫరా చేస్తున్నారు. ఖర్చులు పోను నెలకు రూ. 30వేలకు పైగా ఆదాయం వస్తోందని ఆమె చెబుతున్నారు. అధికారులు తన యూనిట్‌ను గుర్తించి దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన కింద రూ. 40వేలు మంజూరు చేశారని, మరింతగా విస్తరించేందుకు సద్వినియోగం చేసుకుంటానని సుధ చెబుతున్నారు.

# నీరుగారుతోన్న ప్రభుత్వ లక్ష్యం!


హాలియా గ్రామ, పట్టణాల్లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తాగునీరు అందక ప్రజలు అవస్థలు పడుతున్నారు. మిషన్ భగీరథ, స్థానికంగా ఏర్పాటు చేసిన పథకాల నిర్వహణ లోపాలతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. రానున్న వేసవిలో పురపాలికల్లో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిందేనని ప్రజలు తెలిపారు. మున్సిపాలిటీల్లో 2011 జనాభా, ఆవాసాల లెక్కల ఆధారంగా నిధులు, మౌలిక వసతులు ప్రభుత్వాలు సమకూరుస్తాయి. పురపాలకల్లో చాలా ఆవాసాలకు నల్లా కనెక్షన్లు ఇవ్వలేదు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పురపాలికల్లో 2023 నాటికి గణనీయంగా పెరిగిన ఆవాసాలకు చాలా ప్రాంతాల్లో సరిపడా తాగునీటి వసతులు కల్పించలేదు. దేవరకొండలో రెండు రోజులకు ఒకసారి నీరు సరఫరా అవుతోంది. బుడగ జంగాల కాలనీలో సమస్య అధికంగా ఉంది. నేరేడుచర్ల 14,15 వార్డుల్లో జాతీయ రహదారి విస్తరణ పనులతో నీటి సరఫరా జరగడం లేదు. నల్గొండ, యాదగిరిగుట్ట, సూర్యాపేట, భువనగిరిలో రోజు మార్చి రోజు నీరు సరఫరా చేస్తున్నారు. మిర్యాలగూడలో రెండు రోజులకు ఒకసారి మాత్రమే సరఫరా చేస్తున్నారు.లీకేజీల కారణంగా పట్టణ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. నకిరేకల్ పురపాలికలో 60 శాతం గృహాలకు మిషన్‌భగీరథ నీరు సరఫరా లేకపోవడంతో వీధి కుళాయి వద్ద మిషన్ భగీరథ తాగునీరు పట్టుకుంటున్నారు. చిట్యాల పుర పరిధిలో మిషన్ భగీరథ పనులు పూర్తి కానందున వాటి నిర్వహణ పురపాలికకు అప్పగించలేదు. శివారు ప్రాంతాలైన వెంకటాపురం, శివనేనిగూడెంలకు భగీరథ నీటి సరఫరా లేకపోవడంతో వీధి కుళాయిల



వద్ద ప్రజలు నీటిని పట్టుకుట్టున్నారు. చండూరులో రెండు రోజులకు ఒకసారి, కొన్ని ప్రాంతాల్లో మూడు రోజులకు నీటి సరఫరా చేస్తున్నారు. హాలియాలో మిషన్ భగీరథ నల్లాల నిర్వహణ మున్సిపాలిటీకి అప్పజెప్పకపోవడంతో లీకేజీ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో ప్రైవేటు వెంచర్‌లో నిర్మించిన ట్యాంకుకు కనెక్షన్ ఇచ్చినప్పటికి వెంచర్‌లో మిషన్‌భగీరథ పైపులు వేయకుండా సాధారణ నల్లాలకు కనెక్షన్ ఇవ్వటంతో 2, 12 వార్డులోని సంతోష్‌నగర్, సాయిప్రతాప్‌నగర్ కాలనీలకు నీటి సరఫరా కావడం లేదు. నందికొండలో రోజు విడిచి రోజు నీటి సరఫరా చేస్తున్నారు. నీటి సరఫరా ఎన్నెస్పీ అధికారుల నిర్వహిస్తున్నారు. మున్సిపాలిటీకి అప్పచెప్పలేదు.

# కట్ట తెగుతున్నా.. గోడు పట్టదేమీ?

మహబూబ్‌నగర్ : పలుచోట్ల తెగుతున్నాయి. పంటలు నీట మునిగి, ఇసుకమేటలతో రైతులకు తీవ్రనష్టం వాటిల్లుతోంది. పరిహారం చెల్లించేందుకు అధికారులు ముందుకు రాకపోగా కాలువలు తెగిన చోట మరమ్మతులు చేయడం లేదు. రోజుల తరబడి మరమ్మతులు చేయక పోవడంతో పంటకు నీరందక రైతులు ఆందోళన చెందుతున్నారు. నేటికీ అందని పరిహారం : డీ-8 కాలువ వద్ద మేజర్-2కోసం తూము నిర్మించాల్సి ఉండగా కేవలం రెండు సిమెంటు పైపులను అమర్చారు. ఒక పైపు నుంచి మాత్రమే నీటిని వదులుతున్నారు. సోమవారం గుర్తు తెలియని వ్యక్తులు రెండో పైపును తెరిచి నీటిని వదిలారని, అందువల్లే కాలువకు నీరు ఎక్కువై కట్టలపైకి పారి బ్యాంకింగ్‌వద్ద తెగి పోయిందని రైతులు చెబుతున్నారు. అప్పటి గుత్తేదారు మధుకాన్ కంపెనీ ఈ కాలువను తవ్వింది. మొత్తం 110 ఎకరాల ఆయకట్టు ఉన్న ఈ కాలువకు భూములు ఇచ్చిన రైతులకు పరిహారం చెల్లించలేదు. ఇప్పుడు తెగినచోట మరమ్మతులు ఎవరు చేయాలనే ప్రశ్న తలెత్తింది. ముందున్న వరిపైర్లకు సాగునీరు ఎలా అంటూ అక్కడి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ప్రభుత్వం మరమ్మతులు చేయాలని రైతులు కోరుతున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా తూడుకుర్తి సమీపంలో ప్రారంభమవుతున్న కేఎల్ఐ డీ-8 ప్రధాన కాలువకు అనుబంధంగా మేజర్, మైనర్ కాలువలు తవ్వారు. డీ-8 కాలువ కట్టలు చాలాచోట్ల బలహీనంగా ఉన్నాయి. ఎక్కువ మొత్తంలో నీటిని విడుదల చేస్తే.. కట్టలపై నుంచి పారుతుంది. చాలాసార్లు కట్టలపై నుంచి నీరు పారడంతో గోపాల్‌పేట, ఏదుట్ల, చాకల్‌పల్లి శివారుల్లో



కాలువలు తెగి పోయాయి. కొందరు రైతుల పంటలకు నష్టం వాటిల్లడంతో వారు కట్టల మరమ్మతులను అడ్డుకున్న రోజులున్నాయి. మొత్తం 34 కి.మీ. పొడవు ఉన్న డీ-8 కాలువకు చివరి వరకు నీరు పారడం లేదని అక్కడి రైతులు తూడుకుర్తి శివారులోని తూము షట్టరును ఎత్తి వేస్తుండటంతో నీరు కట్టలపై నుంచి పారుతోంది. ఇతర రైతులు గమనించి అధికారులకు ఫోన్లుచేసి నీటి ప్రవాహాన్ని తగ్గిస్తున్నారు. బ్యాంకింగుల వద్దనే ఎక్కువగా కాలువలు తెగిపోతున్నాయి. కట్టలను పటిష్టంగా నిర్మించకపోవడమూ ఓ కారణమని రైతులు చెబుతున్నారు. ఇటీవల కోడేరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన రైతులు చెరువులను నింపుకోవడానికి డీ-8 కాలువను తెంచారు. ముందు ప్రాంతానికి నీరపారక అక్కడి రైతులు ఆందోళన చెందారు. అధికారుల సూచనలతో ఐదారు రోజుల తర్వాత కట్టను బాగు చేశారు. రైతులతో మాట్లాడి చర్యలు తీసుకుంటాం : అప్పట్లో కాలువను తవ్విన గుత్తేదారు చేతులెత్తేశారు. వారు ఎటువంటి పనులు చేయడం లేదు

# పైసలు ఒడిసె.. పనులు మిగిలె..



మునుగోడు: మునుగోడు నుంచి దుబ్బకాల్వ మీదుగా కొరటికల్ వరకు జరుగుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తికాక ముందే అందుకు కేటాయించిన నిధులు అయిపోయాయి. అదనంగా నిధులు మంజూరైతే తప్ప మిగతా రోడ్డు పనులు జరగేలా కనిపించడం లేదు. మూడేళ్లుగా సాగుతున్న ఈ రోడ్డు పనులు నేటికీ పూర్తి కాలేదు. ఇప్పుడేమో నిధుల కొరత కారణంగా పనులు అర్ధాంతరంగా నిలిచిపోయింది. దీంతో పూర్తిస్థాయిలో పనులు కాకపోవడంతో వాహనదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మునుగోడు నుంచి దుబ్బకాల్వ మీదుగా కొరటికల్ వరకు 6.3 కిలోమీటర్ల దూరం ఉంటుంది. బీటీ రోడ్డు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అందులో భాగంగా ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన కింద రూ.3.12 కోట్లు మూడేళ్ల కిందట మంజూరయ్యాయి. పనులు దక్కించుకున్న గుత్తేదారులు నిర్దేశించిన ప్రకారం మార్చి 2022లో పూర్తి చేయాల్సి ఉంది. కానీ మందకొడిగా పనులు చేపట్టారు. దీంతో ఇంకా సాగుతూనే వచ్చాయి. చివరకు నిధులు సరిపోక ఆగిపోయాయి. 6.3 కి.మీ. దాకా బీటీ రోడ్డు వేయాల్సి ఉండగా 5.3 కి.మీ. వరకే బీటీ వేసి ఆపేశారు. మిగతా కిలోమీటర్‌కు నిధులు సరిపోకపోవడంతో మధ్యలోనే నిలిపివేశారు. పెండింగ్ పనులతో వేసిన రోడ్డుకు కళ లేకుండా పోతోంది. మునుగోడు ఆరంభంలో సీసీ రోడ్డు వేయాల్సి ఉండగా నిధులు లేమితో అసంపూర్తిగానే నిలిచిపోయింది. దీంతో పాటు దుబ్బకాల్వ-కొరటికల్ గ్రామాల మధ్యన ఉన్న వాగుపై వంతెన ఏర్పాటు చేయాల్సి ఉంది. అలాగే లక్ష్మీదేవిగూడెం దాటగానే ఉన్న కల్వర్టు వద్ద సైతం మినీ వంతెన ఏర్పాటు చేయాల్సి ఉండగా నిధుల మంజూరుకు వేచి చూడాల్సిందే. మంజూరైన నిధులతో 5.3 కిలోమీటర్ల వరకు బీటీ రోడ్డు పూర్తయింది. మిగతా పనులకు రూ.47 లక్షల నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపాం. రెండు నుంచి మూడు నెలల వరకు సమయం పట్టే అవకాశం ఉంది. వంతెన నిర్మాణం కోసం సైతం ప్రతిపాదనలు పంపగా అది తుది దశలో ఉంది. వాటికి నిధులు మంజూరు కాగానే టెండర్లు పిలుస్తాం.

# మందకొడిగా ఈ-కేవైసీ ప్రక్రియ

నారాయణపేట: తెల్ల రేషన్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ రూ.5 లక్షల వరకు కార్పొరేటు స్థాయిలో వైద్య సేవలు అందించాలని కేంద్ర ప్రభుత్వం 'ఆయుష్మాన్ భారత్' పథకానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ కింద రూ.2 లక్షల వరకు వైద్య సేవలు పొందేవారు. ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ విలీనంతో అదనంగా రూ.3 లక్షల వరకు లాభం చేకూరనుంది. ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్ పథకానికి అర్హులు కావాలని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కొత్త రేషన్ కార్డు నంబరుతో ఆయుష్మాన్ భారత్‌కు అనుసంధానం చేస్తున్నారు. లబ్ధిదారుల రేషన్‌కార్డు, ఆధార్ కార్డుకు అనుసంధానం ఉన్న ఫోన్ నంబరు ద్వారా చేయనున్నారు. అనుసంధానం చేసుకు నేందుకు ఈ నెల 31 వరకు గడువు ఉంది.
నమోదు చేసుకున్న వారికి ఏప్రిల్‌లో కార్డులు అందించనున్నారు. పుట్టిన శిశువుల నుంచి వృద్ధుల వరకు ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ



కార్డుతో రూ.5 లక్షల వరకు వైద్య సేవలు పొందవచ్చు. వైద్య సేవలను రాష్ట్రంలోనే కాకుండా దేశంలో ఎక్కడైనా కార్పొరేటు వైద్యం పొందే అవకాశం ఉంటుంది. తెల్లరేషన్ కార్డులో ఎంతమంది సభ్యులుంటే అంతమందికి కార్డులను అందించనున్నారు.

# ఫైనల్‌లో చైనీస్ తైపీపై విజయం

భారత స్టార్ మహిళా డబుల్స్ జోడీ అశ్విని పొన్నప్ప-తనీషా క్రాస్టో జోడీ గువహటి మాస్టర్స్ సూపర్ 100 టైటిల్ కైవసం చేసుకున్నారు. ఆదివారం జరిగిన మహిళల డబుల్స్ ఫైనల్‌లో రెండో సీడ్ అశ్విని-తనీషా ద్వయం 21-13, 21-19 తేడాతో చైనీస్ తైపీకి చెందిన సుంగ్ షౌ యున్-యు చీన్ హుయిలను వరుస గేముల్లో చిత్తు చేసి విజేతగా అవతరించారు.

ఇక ఈ తుది పోరులో ఆదినుంచే చెలరేగి ఆడిన భారత షట్లర్లు తైపీ ప్రత్యర్థులపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు. తొలి గేమ్‌ను భారీ తేడాతో గెలుచుకున్న వీరికి రెండో గేమ్‌లో మాత్రం సుంగ్ షౌ జోడీ నుంచి గట్టి పోటీ ఎదురైంది. కానీ చివరి వరకు ఏకగ్రతతో ఆడిన అశ్విని జంట ఈ గేమ్‌ను స్వల్ప తేడాతో నెగ్గి మరో టైటిల్‌ను తమ ఖాతాలో వేసుకున్నారు. పొన్నప్ప-తనీషా జోడీకి ఇది మూడో మేజర్ టైటిల్ కావడం విశేషం. ఇక సూపర్ 100 ఈవెంట్‌లో అబుదాబి



మాస్టర్స్‌తో పాటు ఇప్పుడు తాజాగా గువాహటి టైటిల్‌ను కూడా సొంతం చేసుకున్నారు. ఇటీవల లక్నో వేదికగా జరిగిన సయ్యద్ మోడీ ఇంటర్నేషన్ టోర్నీలో పొన్నప్ప-తనీషా జోడీ రన్నరప్‌గా నిలిచిన విషయం

# సిరీస్ గెలిచిన ఇంగ్లండ్

ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఇంగ్లండ్ మహిళల జట్టుతో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో టీమిండియా ఘన విజయం సాధించింది. కాగా, ఇంగ్లండ్ పరాజయం పాలైనప్పటికీ, మొదటి రెండు మ్యాచ్‌లను గెలిచిన ఇంగ్లీష్ జట్టు 2-1 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. మూడో టీ20 మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ తొలుత బ్యాటింగ్ చేసింది. అందుకు తగ్గట్టుగానే ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ జట్టుకు తొలి షాక్ ఇవ్వడంలో టీమిండియా మహిళలు విజయవంతమయ్యారు. తొలి ఓవర్ మూడో బంతికే మహియా బౌచియర్ (0)ని రేణుకా సింగ్ క్లీన్ బౌల్డ్ చేసింది. ఆ తర్వాత సోఫియా డంక్లీ (11) వికెట్ కోల్పోయింది. అలిస్ క్యాప్సీ (7), అమీ జోన్స్ (25)లను సైకా ఇషాక్ ఔట్ చేసింది. అయితే మిడిలార్డర్‌లో బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ కెప్టెన్ హీథర్ నైట్ 42 బంతుల్లో 3 సిక్సర్లు, 3 ఫోర్లతో 52 పరుగులు చేసింది. ఈ హాఫ్ సెంచరీ సాయంతో ఇంగ్లండ్ జట్టు 20 ఓవర్లలో 126 పరుగులు చేసి ఆలౌట్ అయింది. టీమిండియా తరపున సైకా ఇషాక్ 4 ఓవర్లలో 22 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టింది. 127 పరుగుల సులువైన లక్ష్యాన్ని ఛేదించిన టీమిండియాకు స్మృతి మంధాన శుభారంభం అందించగా, షఫాలీ వర్మ (6) తొందరగానే




ఔటైంది. ఈ దశలో స్మృతి, జెమీమాతో 2వ వికెట్‌కు 57 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. అర్ధ సెంచరీ భాగస్వామ్యం తర్వాత జెమీమా రోడ్రిగ్రాస్ (29) ఎల్బీడబ్ల్యూగా నిష్క్రమించింది. ఆ తర్వాత 48 పరుగులు చేసిన స్మృతి మంధాన కూడా పెవిలియన్ చేరింది. చివరకు 19 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 127 పరుగులు చేసి టీమ్ ఇండియా ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. చివరి మ్యాచ్‌లో ఇంగ్లండ్ పరాజయం పాలైనప్పటికీ, తొలి రెండు మ్యాచ్‌లను గెలిచి 2-1 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది.

# పీక్స్‌కు చేరిన పాక్ ఆటగాడి సెలబ్రేషన్స్



భారత్ వర్సెస్ పాకిస్థాన్ క్రికెట్ పోటీ ఏ స్థాయిలో ఆడినా ఎప్పుడూ ఉత్కంఠగా ఉంటుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఆదివారం జరిగిన అండర్-19 ఆసియా కప్ 2023 మ్యాచ్‌లో ఇరుజట్లు తలపడ్డాయి. అండర్-19 ఆసియా కప్ ఐదవ మ్యాచ్ దుబాయ్‌లో జరిగింది. ఇందులో పాకిస్థాన్ 8 వికెట్ల తేడాతో భారత్‌ని ఓడించింది.

ఈ టోర్నీలో టీమిండియాకు ఇదే తొలి ఓటమి. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఉదయ్ సహారన్ సారథ్యంలోని భారత జట్టుకు శుభారంభం లభించలేదు. దీంతో ఆ జట్టు స్కోరు 46 వద్ద రెండు వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత ఆదర్శ్ సింగ్ (62), సహారన్ (60), సచిన్ దాస్ (58) అర్ధ సెంచరీలతో భారత్ 9 వికెట్ల నష్టానికి 259 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్ 47 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. పాక్ తరపున అజాన్ అవైస్ అద్భుత సెంచరీ ఆడాడు. అతను 130 బంతుల్లో పది ఫోర్లతో అజేయంగా 105 పరుగులు చేశాడు. భారత్‌పై పాకిస్థాన్ అద్భుత విజయంపై ట్విట్టర్‌లో విపరీతమైన స్పందన వస్తోంది. అయితే, ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ పేసర్ మహ్మద్ జీషాన్ దూకుడైన సెలబ్రేషన్స్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరలవుతోంది. పాక్ వికెట్ కీపర్ సాద్ బేగ్ చేతుల్లోకి బంతి చేరడంతో భారత బ్యాటర్ రుద్ర పటేల్ పెవిలియన్ చేరాల్సి వచ్చింది. పాకిస్తాన్ పేసర్ ఈ వికెట్‌తో చాలా ఉప్పొంగిపోయాడు.

అయితే, అతని భావోద్వేగంతో సెలబ్రేషన్స్ పీక్స్‌కి చేరాయి. 12వ ఓవర్లో ఈ ఘటన చోటుచేసుకుంది. రుద్ర కవర్స్ ద్వారా బంతిని కొట్టాలని చూశాడు. కానీ భారత స్టార్ బ్యాట్‌ను ముద్దాడిన తర్వాత బంతి వికెట్ కీపర్ చేతుల్లోకి చేరింది.

# సౌతాఫ్రికాతో వన్డేలకు కూడా దూరమైన స్టార్ ప్లేయర్



దక్షిణాఫ్రికాతో జరిగే పరిమిత ఓవర్ల సిరీస్‌కు టీమిండియా పేసర్ దీపక్ చాహర్ దూరం అయ్యే అవకాశం ఉంది. గాయం కారణంగా గత కొన్ని నెలలుగా మైదానానికి దూరంగా ఉన్న దీపక్.. దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్, వన్డే సిరీస్‌లకు ఎంపికయ్యాడు. అయితే తండ్రి అనారోగ్యం కారణంగా దక్షిణాఫ్రికా వెళ్లలేదు. దీంతో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు దూరమయ్యాడు. ఇప్పుడు వన్డే సిరీస్‌కు కూడా అతడు అందుబాటులో ఉండడని తెలుస్తోంది. ఇప్పటికే దర్బన్‌లో ఉన్న భారత జట్టులో దీపక్ చాహర్ ఇంకా చేరలేదు. అతని తండ్రి అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్నారు. కాబట్టి రాబోయే రోజుల్లో అతని కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని బట్టి అతను జట్టులో చేరవచ్చు లేదా చేరకపోవచ్చు' అని బీసీసీఐ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. దక్షిణాఫ్రికాతో డిసెంబర్ 17 నుంచి వన్డే సిరీస్ ప్రారంభం కానుండగా, దీనికి ముందు దీపక్ చాహర్ భారత జట్టులోకి రావడం అనుమానమే. 'నాకు మా నాన్న చాలా ముఖ్యం. నన్ను ఇంత గొప్ప ఆటగానిగా తీర్చిదిద్దడంలో ఆయన పాత్ర మరువలేదని. ప్రస్తుత పరిస్థితుల్లో నాన్నను వదిలి ఎక్కడికీ వెళ్లలేను' అని కొద్ది రోజుల క్రితం దీపక్ చాహర్ చెప్పుకొచ్చాడు. ఇక దక్షిణాఫ్రికాతో సిరీస్ గురించి అడిగినప్పుడు, భారత జట్టులో తన చేరిక నాన్న ఆరోగ్యంపై ఆధారపడి ఉందని క్లారిటీ ఇచ్చాడు. ' దక్షిణా ఫ్రికా పర్యటన మా నాన్న ఆరోగ్యం మీద ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతానికి ఆయనను విడిచిపెట్టలేను' అని చెప్పాడు. దీంతో దీపక్ చాహర్ దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌కు దూరమయ్యే అవకాశం ఉంది. ఈ టూర్‌లో టీ20, వన్డే, టెస్టు సిరీస్‌లతో పాటు భారత్ ఎ జట్టు మూడు వార్మప్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది, ఇందులో చాలా మంది యువ ఆటగాళ్లకు అవకాశం లభించింది.

# ఉత్కంఠ మ్యాచ్‌లో ఓడిన దబాంగ్ ఢిల్లీ

ప్రో కబడ్డీ 17వ మ్యాచ్ హర్యానా స్టీలర్స్ వర్సెస్ దబాంగ్ ఢిల్లీ KC మధ్య చాలా ఉత్కంఠభరితంగా సాగింది. హర్యానా 35-33తో మ్యాచ్‌ను గెలుచుకుంది. ఈ సీజన్‌లో వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. 3 మ్యాచ్‌ల తర్వాత దబాంగ్ ఢిల్లీ కేసీకి ఇది రెండో ఓటమి. ఈ మ్యాచ్‌లో, సిద్ధార్థ్ దేశాయ్ రైడింగ్‌లో హర్యానా స్టీలర్స్ తరపున గరిష్టంగా 10 రైడ్ పాయింట్లు సాధించగా, డిఫెన్స్‌లో మోహిత్ నందల్, మోహిత్ తలా మూడు ట్యాకిల్ పాయింట్లు సాధించారు. దబాంగ్ ఢిల్లీ కేసి తరపున కెప్టెన్ నవీన్ కుమార్ రైడింగ్‌లో 16 రైడ్ పాయింట్లు, డిఫెన్స్‌లో హిమ్మత్ మూడు ట్యాకిల్ పాయింట్లు సాధించారు.ప్రో కబడ్డీ 2023లో ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో దబాంగ్ ఢిల్లీ ఓడిపోయింది. తొలి అర్ధభాగం ముగిశాక 21-17తో హర్యానా స్టీలర్స్‌పై దబాంగ్ ఢిల్లీ కేసీ ఆధిక్యంలోకి వెళ్లింది. దబాంగ్ ఢిల్లీ KC మ్యాచ్‌ను అత్యంత ఉత్సాహంగా ప్రారంభించింది. హర్యానా స్టీలర్స్‌ను పునరాగమనం చేయడానికి అనుమతించలేదు. ఈ కారణంగానే ఢిల్లీ జట్టు హర్యానాను చాలా త్వరగా ఆలౌట్ చేయగలిగింది. మొదటి 10 నిమిషాల్లో హర్యానా డిఫెన్స్ ఏమాత్రం పని చేయలేదు. ఈ క్రమంలో ఆ జట్టు సాధించిన 4 పాయింట్లు రైడింగ్‌లో స్కోర్ చేయబడ్డాయి. డిఫెన్స్ కారణంగానే ఈ మ్యాచ్‌లో చాలా వెనుకబడింది. ఎట్టకేలకు 11వ నిమిషంలో మిటూను ఔట్ చేయడం ద్వారా డిఫెన్స్‌లో స్టీలర్స్ ఖాతా తెరిచింది. దీంతో హర్యానా కూడా మ్యాచ్‌లో



పుంజుకుంది. వినయ్ తన సూపర్ రైడ్‌తో విశాల్, యోగేష్, మోహిత్ రూపంలో ముగ్గురు డిఫెండర్లను అవుట్ చేశాడు. ఈ కారణంగానే ఢిల్లీకి ఆల్ అవుట్ ముప్పు పొంచి ఉంది. మరోసారి నవీన్ కుమార్ తన జట్టును సేవ్ చేశాడు. కానీ, 19వ నిమిషంలో, సిద్ధార్థ్ దేశాయ్ ఢిల్లీకి మిగిలిన ఇద్దరు డిఫెండర్లను మ్యాచ్‌లో మొదటిసారిగా ఇచ్చాడు. ఈ కారణంగానే ప్రథమార్ధం ముగిసే సరికి ఇరు జట్ల మధ్య 4 పాయింట్ల తేడా మాత్రమే నమోదైంది. రెండో అర్ధభాగాన్ని హర్యానా స్టీలర్స్ అద్భుతంగా ప్రారంభించింది. మొదట ఢిల్లీ స్కోరును సమం చేసింది. ఆపై 25వ నిమిషంలో మిగిలిన ఢిల్లీ డిఫెండర్లిద్దరినీ అవుట్ చేయడం ద్వారా సిద్ధార్థ్ దేశాయ్ వారికి రెండోసారి ఆధిక్యాన్ని అందించాడు. నవీన్ కుమార్ తన సూపర్ 10ని పూర్తి చేశాడు.

# ట్రోఫీ దిశగా దూసుకెళ్తోన్న గుజరాత్

ప్రో కబడ్డీ 2023 10వ సీజన్‌చాలా ఉత్సాహంగా సాగుతోంది. లీగ్ దశ మ్యాచ్‌లు 2 డిసెంబర్ 2023 నుంచి 21 ఫిబ్రవరి 2024 వరకు జరగనున్నాయి. కాగా, చాలా ఏళ్లు, రెండు సీజన్ల తర్వాత తొలిసారిగా 12 వేర్వేరు నగరాల్లో పీకేఎల్ మ్యాచ్‌లు నిర్వహిస్తున్నారు. ప్రో కబడ్డీ 2023 లీగ్ దశ మ్యాచ్‌లు అహ్మదాబాద్, బెంగళూరు, పూణె, చెన్నై, నోయిడా, ముంబై, జైపూర్, హైదరాబాద్, పాట్నా, ఢిల్లీ, కోల్‌కతా, పంచకులలో నిర్వహించనున్నారు. ప్రతి మ్యాచ్ గెలిచిన జట్టుకు 5 పాయింట్లను పొందుతుంది. ఓడిన జట్టు ఓటమి మార్జిన్‌ను 7 లేదా అంతకంటే తక్కువ వద్ద ఉంచుకుంటే, ఆ జట్టుకు కూడా ఒక పాయింట్ వస్తుంది.

ఇది కాకుండా, టై అయితే, రెండు జట్లకు చెరో 3 పాయింట్లు లభిస్తాయి. పాయింట్ల పట్టికలో టాప్ 6లో నిలిచిన జట్లు నేరుగా ప్లే ఆఫ్‌కు అర్హత సాధిస్తాయి. ఇప్పటి వరకు, పాట్నా పైరేట్స్ అత్యధికంగా మూడుసార్లు ప్రో కబడ్డీ లీగ్ ఛాంపియన్‌గా నిలిచింది. జైపూర్ పింక్ పాంథర్స్ రెండు సార్లు PKL ట్రోఫీని గెలుచుకుంది. ఇది కాకుండా



యూ ముంబా, బెంగళూరు బుల్స్, బెంగాల్ వారియర్స్, దబాంగ్ ఢిల్లీ కేసీ ఒక్కోసారి PKL ఛాంపియన్‌గా నిలిచాయి. ప్రతి సిటీలో శుక్రవారం ప్రారంభమవుతుంటాయి. ఇప్పటికే అహ్మదాబాద్‌లో తొలి లెగ్ మొదలైంది. గురువారం విశ్రాంతి రోజు అవుతుంది. ఈ ఏడాది కొత్త ఛాంపియన్ అవతరిస్తారా లేక పాత జట్టు మరోసారి టైటిల్‌ను గెలుస్తుందా అనేది ఆసక్తికరంగా మారింది.

# తమిళ్ తలైవాస్‌ను చిత్తుగా ఓడించిన బెంగాల్ వారియర్స్




ప్రో కబడ్డీ 2023 16వ మ్యాచ్‌లో బెంగాల్ వారియర్స్ 48-38తో తమిళ్ తలైవాస్‌ను ఓడించింది. 3 మ్యాచ్‌ల తర్వాత బెంగాల్‌కు ఇది రెండో విజయం కాగా పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి చేరుకుంది. రెండు మ్యాచ్‌ల తర్వాత తమిళ్ తలైవాస్‌కు ఇదే తొలి ఓటమి. రెండో అర్ధభాగంలో బెంగాల్ పునరాగమనం చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పింది. ఈ మ్యాచ్‌లో బెంగాల్ వారియర్స్ తరపున రెయిడింగ్‌లో వెటరన్ కెప్టెన్ మణీందర్ సింగ్ 16 రైడ్ పాయింట్లు, డిఫెన్స్‌లో శుభమ్ షిండే అద్భుతాలు చేసి 11 ట్యాకిల్ పాయింట్లు సాధించాడు. తమిళ్ తలైవాస్ తరపున నరేంద్ర కండోలా రైడింగ్‌లో 11 రైడ్ పాయింట్లు తీసుకోగా, డిఫెన్స్‌లో సాహిల్, సాగర్ 3 ట్యాకిల్ పాయింట్లు తీసుకున్నారు. తొలి అర్ధభాగం ముగిసేసరికి తమిళ్ తలైవాస్ 27-21తో ఆధిక్యంలో నిలిచింది. బెంగాల్ రైడర్స్ నుంచి అద్భుతమైన ప్రారంభాన్ని పొందింది. అందుకే, చాలా త్వరగా తమిళ్ తలైవాస్‌కి చాలా దగ్గరగా వచ్చారు. అజింక్య పవార్ ఖచ్చితంగా తన జట్టును ఆదుకున్నాడు. కానీ, ఏడవ నిమిషంలో, తలైవాస్ మొదటిసారిగా ఆలౌట్ అయింది. ఆ తర్వాత తమిళ్ తలైవాస్ ఎదురుదాడి చేసి బెంగాల్‌కు ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. ఈ కారణంగానే 12వ నిమిషంలో వారియర్స్‌కు ఆధిక్యాన్ని అందించడంలో సఫలమయ్యాడు. తమిళ్ తలైవాస్ తమ పట్టు తగ్గకుండా పూర్తిగా ఆధిపత్యం చెలాయించారు. తొలి అర్ధభాగం ముగిసే సమయానికి బెంగాల్ జట్టు రెండోసారి ఆలౌట్ అయింది. నరేంద్ర కండోలా తన సూపర్ 10ని కూడా పూర్తి చేశాడు. సెకండాఫ్ నిదానంగా ప్రారంభమై బెంగాల్ వారియర్స్ పై తీవ్ర ఒత్తిడి నెలకొంది. ఇంతలో, బెంగాల్ కెప్టెన్ మణిందర్ సింగ్ సూపర్ రైడ్‌తో ముగ్గురు తమిళ డిఫెండర్లను అవుట్ చేయడమే కాకుండా తన సూపర్ 10ని కూడా పూర్తి చేశాడు. బెంగాల్ ఈ అవకాశం కోసం వెతుకుతోంది. దీంతో రెండవసారి తమిళ్ తలైవాస్‌ను ఆలౌట్ చేశారు. ఆ తర్వాత, బెంగాల్ అద్భుతంగా తమ ఆధిక్యాన్ని నిలుపుకుంది. తలైవాస్‌పై పూర్తి ఒత్తిడిలో పడేసింది. తమిళ రైడర్లు ఇక ముందుకు వెళ్లలేకపోయారు. డిఫెన్స్ నుంచి కూడా తప్పులు కనిపించాయి. బెంగాల్ తరపున శుభమ్ షిండే తన సూపర్ 10ని కూడా పూర్తి చేశాడు. ఇక్కడ నుంచి పోటీ తమిళ్ తలైవాస్ నుంచి దూరంగా నిలిచిపోయింది. ఇరుజట్ల మధ్య వ్యత్యాసం కూడా గణనీయంగా మారింది. చివరకు తమిళ్ తలైవాస్ ఓటమి మార్జిన్‌ను 7లోపే నిలబెట్టుకోలేక పోయింది. బెంగాల్ వారియర్స్ అద్భుత విజయాన్ని నమోదు చేసి 5 పాయింట్లు సాధించింది.

# తుది అంకానికి విజయ్ హజారే ట్రోఫీ.. సెమీస్ చేరిన జట్లివే

దేశవాళీ క్రికెట్‌లో సుమారు 20 రోజులుగా సాగుతున్న విజయ్ హజారే ట్రోఫీ తుది అంకానికి చేరుకుంది. నేడు ముగిసిన ఆఖరి లీగ్ పోటీలతో సెమీస్ బెర్తులు ఖాయమయ్యాయి.

బెంగాల్-హర్యానా, రాజస్తాన్-కేరళ, విదర్భ - కర్నాటక, ముంబై - తమిళనాడు మధ్య క్వార్టర్స్ పోరులో హర్యానా, రాజస్తాన్, కర్నాటక, తమిళనాడులు గెలిచి సెమీఫైన్సల్స్‌కు ప్రవేశించాయి.

సోమవారం రాజ్‌కోట్ వేదికగా హర్యానా - బెంగాల్ మధ్య జరిగిన తొలి క్వార్టర్ ఫైనల్‌లో బెంగాల్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 225 పరుగులకు ఆలౌట్ అయింది. బెంగాల్ యువ ఆల్ రౌండర్ షాదాబ్ అహ్మద్ సెంచరీ (118 బంతుల్లో 100, 4 ఫోర్లు, 4 సిక్సర్లు)తో రాణించాడు. హర్యానా బౌలర్లలో యుజ్వేంద్ర చాహల్ నాలుగు వికెట్లతో చెలరేగాడు. అనంతరం లక్ష్యాన్ని హర్యానా 45.1 ఓవర్లలోనే ఛేదించింది. ఆ జట్టు ఓపెనర్ అంకిత్ కుమార్ (102) సెంచరీ చేశాడు. రెండో క్వార్టర్స్‌లో రాజస్తాన్.. కేరళను చిత్తుగా ఓడించింది. రాజ్‌కోట్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో రాజస్తాన్ మొదట బ్యాటింగ్ చేసి




8 వికెట్ల నష్టానికి 267 పరుగులు చేసింది. మహిపాల్ లోమ్రర్ (122) సెంచరీ చేశాడు. అనంతరం కేరళ.. 21 ఓవర్లలో 67 పరుగులకే చాప చుట్టేసింది. విదర్భ-కర్నాటక మధ్య జరిగిన మూడో క్వార్టర్స్‌లో ఫస్ట్ బ్యాటింగ్ చేసిన విదర్భ.. 44.5 ఓవర్లలో 173 పరుగులకే ఆలౌట్ కాగా లక్ష్యాన్ని కర్నాటక 40.3 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి ఛేదించింది.

# రెండో టీ20 మ్యాచ్ కూడా సందేహమే.. కారణం ఏంటో తెలుసా?

భారత క్రికెట్ జట్టు దక్షిణాఫ్రికా పర్యటన ఆశించిన స్థాయిలో ప్రారంభం కాలేదు. దక్షిణాఫ్రికా-భారత్‌ల మధ్య దర్బన్‌లోని కింగ్స్‌మీడ్ స్టేడియంలో జరగాల్సిన తొలి టీ20 మ్యాచ్ వర్షం కారణంగా ఒక్క బంతి కూడా వేయకుండానే రద్దయింది. ఇప్పుడు రెండో మ్యాచ్‌కి ఇరు జట్లు సిద్ధమయ్యాయి. భారత్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య డిసెంబర్ 12వ తేదీ మంగళవారం గెబారాలోని సెయింట్ జార్జ్ పార్క్ వేదికగా రెండో టీ20 మ్యాచ్ జరగనుంది. అయితే ఈ మ్యాచ్ కూడా జరగడం అనుమానమేనని తెలుస్తోంది. టాస్ కుదరకపోవడంతో దర్బన్‌లో జరగాల్సిన మ్యాచ్‌ను రద్దు చేశారు. ఇది అభిమానులను నిరాశకు గురి చేసింది. ఇప్పుడు మంగళవారం జరగనున్న రెండో టీ20కి కూడా వర్షం అంతరాయం కలుగుతుందని సమాచారం. భారత్-ఆఫ్రికా రెండో టీ20 మ్యాచ్ రోజు. వర్షం పడే అవకాశం 45 శాతం ఉంది. అయితే, మరికొద్ది నెలల్లో టీ20 ప్రపంచకప్ రానున్న నేపథ్యంలో ఆటగాళ్లకు ఇది పెద్ద దెబ్బగా మారనుంది. భారతదేశం vs దక్షిణాఫ్రికా 2వ T20 మ్యాచ్ స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్ష ప్రసారం కానుంది. డిస్నీం హాట్‌స్టార్ మ్యాచ్‌లను ఆన్‌లైన్‌లో ఉచితంగా చూడొచ్చు.

భారత్ వర్సెస్ సౌతాఫ్రికా రెండో టీ20 మ్యాచ్ భారత కాలమాణం ప్రకారంర రాత్రి 8:30 గంటలకు ప్రారంభం కానుంది. రెండు టీ20 మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉన్నందున రెండు మ్యాచ్‌లు గెలిచిన జట్టు సిరీస్‌ను కైవసం చేసుకుంటుంది. భారత టీ20 జట్టు: యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రుతురాజ్ గైక్వాడ్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రింకూ సింగ్, శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), జితేష్ శర్మ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా (వైస్ కెప్టెన్). వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్, మహ్మద్ సిరాజ్, ముఖేష్ కుమార్. ఇప్పటివరకు, దక్షిణాఫ్రికా మరియు భారతదేశం మధ్య 25 T20 అంతర్జాతీయ మ్యాచ్‌లు జరిగాయి, వీటిలో టీం ఇండియా 13 మరియు దక్షిణాఫ్రికా 10 గెలిచాయి, 2 మ్యాచ్‌లు ఫలితం లేకుండానే ఉన్నాయి. దక్షిణాఫ్రికా మైదానంలో ఇరు జట్ల మధ్య 8 మ్యాచ్‌లు జరగగా, అందులో భారత జట్టు 5, ప్రొటీస్ 2 మ్యాచ్‌లు గెలిచాయి.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**